జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 4 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 278 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### నా అమెరికా పర్యటనపై రాహుల్ వ్యాఖ్యలు నిరాధారం

- రాహుల్ మాటల్లో ఎంతమాత్రం వాస్తవం లేదు
- బైడెన్ అడ్మినిస్ట్రేషన్‌లోని సెక్రటరీ, ఎన్ఎస్ఏను కలిసేందుకు వెళ్లాను
- ఆ తర్వాత మన కాన్సుల్ జనరల్ సమావేశానికి అధ్యక్షత వహించాను

12

### కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

- హెలికాప్టర్లతో పూలవర్షం
- వసంత పంచమి సందర్భంగా భక్తజనసంద్రమైన ప్రయాగ్‌రాజ్
- అమృత స్నానాలు చేస్తున్న అఖాడా సాధువులు!

2

# త్రిముఖ పోరులో గెలిచేదెవరు?



## ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం




ఆప్, బీజేపీ , కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీలో ఎవరు గెలుస్తారన్న విషయంపై తీవ్ర ఉత్కంఠ

మూడు పార్టీల తరపున అగ్రనేతలు చివరి రోజు కూడా సుడిగాలి ప్రచారం

మూడు పార్టీలు కూడా ఓటర్లపై ఉచితాల మంత్రాన్ని ప్రయోగించాయి

ఉచితాలతో ఏ పార్టీ ఓటర్లను ఆకట్టుకుందన్న విషయం ఫిబ్రవరి 8వ తేదీన తేలబోతోంది.

ప్రజా జ్యోతి ఢిల్లీ

దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎల్లుండి 70 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. - మిగతా2లో

# పట్టుబడితే నష్టమే!

- ఏపీ, తెలంగాణ విభజన అంశాలపై కేంద్ర హోంశాఖ కీలక సూచన
- విభజన అంశాలపై ఏపీ, తెలంగాణ అధికారులతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ భేటీ
- ఇరు రాష్ట్రాలు సమన్వయంతో పరిష్కరించుకోవాలని సూచన
- నిధుల పంపకాల విషయంలో పట్టుబట్టవద్దన్న కేంద్ర హోంశాఖ



ప్రజా జ్యోతి ఢిల్లీ

ఉభయ తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం అంశాలను పరిష్కరించుకోవాలని కేంద్ర హోంశాఖ సూచించింది. విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాల అధికారులతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై - మిగతా2లో

## ఆ విషయంలో ఎన్‌డీఏ, యూపీఏ ఫెయిల్

- 'మేకిన్ ఇండియా మంచి ఆలోచనే- కానీ మోదీ పూర్తిగా విఫలమయ్యారు'
- యువతకు ఉపాధి గురించి స్పష్టమైన సమాధానాలను యూపీఏ లేదా ఎన్‌డీఏ ఇవ్వలేదు
- చెప్పాలంటే రాష్ట్రపతి ప్రసంగం లాండ్రీ లిస్ట్ చదివినట్లుగా ఉంది
- లోక్‌సభలో రాహుల్ గాంధీ ఆసక్తికర కామెంట్స్!



2

## పార్టీ ఫిరాయించిన నేతలకు నోటీసులు

- బీఆర్ఎస్ పార్టీ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ
- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత రెండో పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా
- విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రలతో కూడిన ధర్మాసనం
- బీఆర్ఎస్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం
- తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసిన సుప్రీంకోర్టు



2

# ప్రతి ఒక్కరికీ విద్యా అందాలి

- రాష్ట్రంలో ప్రతి ఒక్క బిడ్డ ఉన్నత విద్యావంతుడై ఉండాలి
- దేశంలో కూడా అన్ని రంగాల్లో ముందు ఉండాలి
- విద్యా వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఆదర్శ ఇందిరమ్మ పాఠశాలలు, నూతన నియామకాలు మౌలిక సదుపాయాలు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం
- ప్రధాన రాజకీయ పార్టీ పెద్దలు కులగణనలో వివరాలు ఇవ్వలేదు

ప్రజా జ్యోతి సిద్దిపేట జిల్లా:

తెలంగాణలో విద్యా వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయంయ తీసుకుంది. ప్రభుత్వ పక్షాన విద్యవ్యవస్థను మెరుగుపరచడానికి ప్రతి ఒక్కరికీ విద్యా అందటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదర్శ ఇందిరమ్మ పాఠశాలలు, నూతన నియామకాలు మౌలిక సదుపాయాలు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. వసంత పంచమినీ పురస్కరించుకొని సోమవారం వర్గల్ మండల - మిగతా2లో



## త్వరలో 100 అమృత్ భారత్ రైళ్లు

- తెలుగు రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు
- సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం
- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

12

# బస్సు ఆపరు.. పైసలు తీసుకోరు!

- బస్టాపుల్లో బస్సు ఆపరు
- డిజిటల్ చెల్లింపులు అసలే తీసుకోరు
- బస్టాపుల్లో ఆగని బస్సులు
- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు
- డిజిటల్ చెల్లింపులు ఉన్నా, నగదు మాత్రమే తీసుకుంటున్న కండక్టర్లు



ప్రజా జ్యోతి హైదరాబాద్

బస్టాపుల్లో బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రిక్వెస్ట్ స్టాప్‌లను కూడా డ్రైవర్లు లెక్క చేయట్లేదు. బస్సుల్లో డిజిటల్ చెల్లింపులకు యంత్రాలు అందించారు. అయినా నగదు మాత్రమే చెల్లించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఆపాల్సిన స్టేజీలో బస్సు ఆపకుండా కొందరు కండక్టర్లు, డ్రైవర్లు ప్రయాణికులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. ప్రశ్నించే వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని కొందరు మహిళలు డిపోల్లో ఫిర్యాదు చేస్తున్నారు. దిల్‌సుఖ్‌నగర్ డిపో బస్సులు నడుపుతున్న మార్గాల్లో - మిగతా2లో

# ఈనెల 15లోపు పంచాయతీ ఎన్నికల షెడ్యూల్



- నేతలు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి
- నిత్యం ప్రజల్లో ఉండాలి.. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజా జ్యోతి హైదరాబాద్

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నగారా మోగనుంది. ఫిబ్రవరి 15లోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ రానుంది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులంతా సర్పంచ్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణలో కులగణన రిపోర్ట్ వచ్చేసింది. నెక్ట్స్ ఏంటో కూడా క్లారిటీ ఇచ్చారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అతి త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ క్యాడర్‌కు - మిగతా2లో



## కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపిన ఫార్మర్స్ అసోసియేషన్!

ప్రతిపక్ష నేతగా ఉండి అసెంబ్లీకి హాజరు కావడం లేదంటూ లీగల్ నోటీసులు

అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో వివరణ కోరాలని స్పీకర్‌కు విజ్ఞప్తి

2

# త్రిముఖ పోరులో గెలిచేదెవరు?

-మొదటిపేజీ తరువాయి

ఆప్, బీజేపీ , కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీలో ఎవరు గెలుస్తారన్న విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మూడు పార్టీల తరపున అగ్రనేతలు చివరి రోజు కూడా సుడిగాలి ప్రచారం చేశారు. ఆప్ అభ్యర్థులకు మద్దతుగా కేజ్రీవాల్ , సీఎం ఆతిశీ రోడ్‌షో నిర్వహించారు. 2013 నుంచి ఢిల్లీలో ఆప్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఈసారి కూడా ఢిల్లీలో తమదే విజయమన్నారు కేజ్రీవాల్. ఆమ్ ఆద్మీ పార్టీకి ఈసారి 55 సీట్లు రావడం ఖాయమన్నారు. అయితే మహిళలు భారీగా ఓటేస్తే ఆ సంఖ్య 60కి చేరుతుందన్నారు కేజ్రీవాల్. తాము మూడు సీట్లు మాత్రమే గెలుస్తామని బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బీజేపీ అభ్యర్థుల తరపున కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ ప్రచారం చేశారు. కేజ్రీవాల్‌పై ఆఖరి ప్రచారసభలో విరుచుకుపడ్డారు అమిత్‌షా. ఈసారి బీజేపీ గెలుపు ఖాయమని, బీజేపీ అధికారం లోకి రాగానే శీష్‌మహల్‌ను సామాన్యప్రజల కోసం తెరుస్తామన్నారు. ఆప్ అవినీతికి ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ ప్రజలు గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. బడ్జెట్‌లో 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ చేయడంతో మధ్యతరగతి ప్రజల ఓట్లు తమకే భారీగా పోలవుతాయన్న అంచనాలో బీజేపీ నేతలు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రియాంకాగాంధీ రోడ్‌షో నిర్వహించారు. ఆప్, బీజేపీ పార్టీల ప్రచారంతో పోలిస్తే కాంగ్రెస్ కాస్త వెనుకబడింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ చాలా ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. ప్రధాని మోదీ కూడా బీజేపీ అభ్యర్థుల తరపున సుడిగాలి ప్రచారం చేశారు. ఎన్డీఏ పార్టీల నేతలు కూడా బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. యమునా కాలుష్యం పైనే మూడు పార్టీలు ప్రచారం చేశాయి. బీజేపీ 68 స్థానాల్లో పోటీ చేస్తోంది. మిత్రపక్షాలు జేడీయూ, ఎల్‌జేపీకి ఒక్కొక్క సీటు కేటాయించింది. మూడు పార్టీలు కూడా ఓటర్లపై ఉచితాల మంత్రాన్ని ప్రయోగించాయి. ఉచితాలతో ఏ పార్టీ ఓటర్లను ఆకట్టుకుందన్న విషయం ఫిబ్రవరి 8వ తేదీన తేలబోతోంది. కోటి 50 లక్షల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోబోతున్నారు. మహిళా ఓటర్లను ఆకట్టుకోవడానికి అన్ని పార్టీలు పోటీ పడుతున్నాయి.

# ఆ విషయంలో ఎన్‌డీఏ, యూపీఏ ఫెయిల్



యూపీఏ అయినా, ఎన్‌డీఏ అయినా దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేక పోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. యువతకు ఉపాధి గురించి స్పష్టమైన సమాధానాలను యూపీఏ లేదా ఎన్‌డీఏ ఇవ్వలేదని తెలిపారు. లోక్‌సభలో రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాహుల్ మాట్లాడారు. గత బడ్జెట్ సమయంలో ప్రస్తావించిన అంశాలనే ఈసారి కూడా రాష్ట్రపతి వల్లెవేశారని రాహుల్ వివరించారు. గతంలో ప్రభుత్వం చేసిన పనుల జాబితానే మళ్లీ మాట్లాడారని తెలిపారు. 'చెప్పాలంటే రాష్ట్రపతి ప్రసంగం లాండ్రీ లిస్ట్ చదివినట్లుగా ఉంది' అని రాహుల్ అన్నారు.

మోదీ విఫలమయ్యారు : రాహుల్

మేకిన్ ఇండియా మంచి ఆలోచనే కానీ, కార్యాచరణలో మోదీ విఫలమయ్యారనేది స్పష్టంగా అర్థమవుతోందని రాహుల్ విమర్శించారు. మన దేశం ఉత్పత్తులను నిర్వహించడంలో విఫలమై, ఆ రంగాన్ని చైనాకు అప్పగించిందని వివరించారు. ఇప్పుడు పూర్తిగా ఉత్పత్తిపై దృష్టి పెట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎంతో కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా ఆధారంగా పనిచేస్తుందనీ, అయితే ఉత్పత్తి వ్యవస్థ నుంచి వచ్చే ప్రతి ఒక్క డేటా చైనాదేనని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో జనగణనపై సర్వే నిర్వహించినట్లు తెలిపిన రాహుల్‌గాంధీ, రాష్ట్రంలో దాదాపు 90 శాతం దళితులు, గిరిజనులు, వెనుకబడినవారు, మైనారిటీలు ఉన్నారని వెల్లడించారు. వారి హక్కుల కోసం దేశవ్యాప్తంగా జనగనణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

అన్నయ్య ప్రసంగం నాకు నచ్చింది! : ప్రియాంక గాంధీ

లోక్‌సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ప్రసంగం తనకు నిజంగా నచ్చిందని ఆ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. 'ఒక నాయకుడి ప్రసంగం ఇలానే ఉండాలి. రాహుల్ దేశం కోసం ఒక దార్శనికతను నిర్దేశించారు' అన్నారు.

రాహుల్ వ్యాఖ్యలు అభ్యంతరకరం: కిరణ్ రిజుజు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించలేదని, దానికి కారణం మన దేశంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని, సాంకేతిక ఉత్పత్తులను అభివృద్ధి చేయకపోవడమే కారణమని రాహుల్ గాంధీ అన్నారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజు అభ్యంతరం వ్యక్తం చేశారు. "ప్రతిపక్ష నాయకులు ఇలాంటి తీవ్రమైన అసంబద్ధ ప్రకటన చేయకూడదు. ఇది రెండు దేశాల మధ్య గల ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించింది. మన దేశ ప్రధానమంత్రికి ఆహ్వానం వచ్చిందా లేదా అనేది విషయంలో రాహుల్ గాంధీ ఎలాంటి ధ్రువీకరణలేని స్టేట్‌మెంట్‌లను ఇస్తున్నారు" అని కిరణ్ రిజుజు అన్నారు. దీనితో రాహుల్ గాంధీ, "మీ మనశ్శాంతికి భంగం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నాను" అని అన్నారు.

**చైనా- భారత భూభాగాలను ఆక్రమించింది: రాహుల్ గాంధీ**

'చైనా మన భారత భూభాగంలోని దాదాపు 4000 చదరపు కిలోమీటర్లలోకి చొచ్చుకువచ్చిందని భారత సైన్యం చెబుతోంది. అయితే ఈ నిజాన్ని ప్రధాని మోదీ ఒప్పుకోవడం లేదు' రాహుల్ గాంధీ అన్నారు. దీంతో లోక్?సభ స్పీకర్ ఓం బిర్లా, "మీరు చెబుతున్న దానికి ఆధారాలు ఉంటే సభకు సమర్పించాలని" రాహుల్‌కు సూచించారు.

## ప్రతి ఒక్కరికీ విద్యా అందాలి

-మొదటిపేజీ తరువాయి

కేంద్రంలోనీ శ్రీ విద్య సరస్వతి అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణలో ప్రతి ఒక్క బిడ్డ ఉన్నత విద్యావంతుడై తెలంగాణ అభివృద్ధితో పాటుగా దేశంలో కూడా అన్ని రంగాల్లో ముందు ఉండాలని అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుకున్నానని చెప్పారు. తల్లిదండ్రులు మీరు ఒక పూట శ్రమపడ్డ పిల్లలను చదివించడానికి శ్రద్ధ వహించాలని అన్నారు. ఏ ఆస్తి అన్న ఎప్పుడైనా పోవచ్చు కాని విద్యాకు సంభందించిన ఆస్తి ఎప్పుడు పోదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో అటు బాసర ఇటు వర్గల్ సరస్వతి అమ్మవారి ఆలయాలు మన ప్రాంతంలో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం తరఫున దేవాలయాల అభివృద్ధికి కానీ దేవాలయాలకు సంబంధించిన విద్యాలయాలకు అభివృద్ధికి సంభందించిన విషయంలో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాలకార్మికులుగా చేర్చే ప్రయత్నం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

**వివరాలు ఇవ్వలేదు..**

ప్రధాన రాజకీయ పార్టీ పెద్దలు కులగణనలో వివరాలు ఇవ్వలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కల్వకుంట్ల ఫ్యామిలీలో ఎమ్మెల్సీ కవిత తప్పా ఎవరూ వివరాలు ఇవ్వలేదని చెప్పారు. సర్వే కోసం వెళ్లిన వాళ్లపైకి కుక్కలను వదిలిన వారూ ఉన్నారని అన్నారు. సహాయ నిరాకరణ లాగా కొందరు కావాలని వివరాలు ఇవ్వలేదని చెప్పారు. కులగణనపై అన్ని రాజకీయ పార్టీలు తమ స్టాండ్ ఏంటో తెలియజేయాలని చెప్పారు. గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బలహీన వర్గాల కోసం రేపు అసెంబ్లీలో అన్ని పార్టీలు తమ వాదన వినిపించాలని అన్నారు.

కులగణన అడ్డుకుంటే ఊరుకునేది లేదు..

కులగణన ఒక ఉద్యమం లాగా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఎవరు ఎంత అనే లెక్క తేలిందన్నారు. క్యాబినెట్ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. చేసి చూపించామన్నారు. కులగణన అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కులగణన కోసం పోరాటం చేసిన వారందరిని ప్రశంసించారు. ప్రభుత్వం నిర్ణయం నుంచి నివేదిక దాకా కులగణన ప్రక్రియలో భాగం అయినందుకు గర్వంగా ఉందన్నారు. బీసీ సోదరులందరూ రేపు ఉత్సవాలు జరపాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రేపు అసెంబ్లీకు రావాలని కోరారు. బీసీలకు న్యాయం జరగాలని కోరుకుంటే కేసీఆర్ రేపు అసెంబ్లీకి వస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## పార్టీ ఫిరాయించిన నేతలకు నోటీసులు

హైదరాబాద్

తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, డాక్టర్ సంజయ్ కుమార్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. బీఆర్ఎస్ పార్టీ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత రెండో పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది. పార్టీ ఫిరాయించిన ఏడుగురు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని వేసిన మొదటి పిటిషన్‌తో పాటు రెండో పిటిషన్‌ను విచారిస్తామని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిబ్రవరి 10న మొదటి పిటిషన్ విచారణతో పాటు రెండో పిటిషన్‌పై విచారణ చేస్తామని తాజా పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

**తెలంగాణలో ఉప ఎన్నిలకు రెడీ: కేటీఆర్**

పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ లోకి ఫిరాయింపుదారులను ఇకపై రక్షించడం అసాధ్యమని కేటీఆర్ ట్వీట్ చేశారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఇక ఎమ్మెల్యేలుగా కొనసాగడం కుదరదని, త్వరలోనే వారిపై వేటు పడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఉపఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు

**ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ కేటీఆర్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ**

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొంది, ఆ తర్వాత అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే అంశానికి సంబంధించి గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జత చేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడానికి ఇంకా ఎంత సమయం కావాలని సుప్రీంకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను ప్రశ్నించింది.

## బస్సు ఆపరు.. పైసలు తీసుకోరు!

-మొదటిపేజీ తరువాయి



ప్రయాణికులు అసంతృప్తితో ఉన్నారు. ఇబ్రహీంపట్నం మార్గంలో అనేక బస్సులు నడుపుతుండగా రాగన్నగూడ వద్ద బస్సు ఆపడం లేదు. ముఖ్యంగా 277డీ రూట్‌లో ఉదయం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదు చేశారు. కొత్తపేట రైతుబజార్ ఎదురున్న బస్టాప్ మార్గంలో ప్రయాణించే 80 శాతం బస్సులు ఆపడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

**గంటల తరబడి వేచి ఉన్నా**

మైహోమ్ భూజ ఎదురుగా బయో డైవర్సిటీ బస్టాప్ ఉంది. ప్రధానంగా మధ్యాహ్నం బస్సులు ఆపడం లేదని ప్రయాణికులు ఫిర్యాదులు చేస్తున్నారు. గంటల తరబడి వేచి ఉన్నా, కళ్ల ముందే నాలుగైదు బస్సులు వెళ్లిపోయాయి కానీ, ఏ ఒక్కటీ ఇక్కడ ఆగలేదని సాయికుమార్ అనే ప్రయాణికుడు తెలిపారు.

**మౌలాలీ కమాన్ మార్గంలో**

మౌలాలీ కమాన్ మార్గంలో ఎస్బీఐ రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేశారు. ఇక్కడ 3వ నంబర్ బస్సు ఆపకుండా వెళ్లడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. 47ఎల్, 281 రూట్, ఈసీఐఎల్, నాగారం, ఘట్‌కేసర్ మార్గంలో రద్దీ సమయాల్లో బస్సులు ఆపడం లేదు.

**డిజిటల్ పేమెంట్**

గ్రేటర్ ఆర్టీసీ డిజిటల్ పేమెంట్ వ్యవస్థను కొన్ని డిపోల్లో ప్రవేశపెట్టింది. బస్సుల్లో చిల్లరకు కండక్టర్లు ఇబ్బందిపడుతున్నారు. దీనికి స్వస్తి పలకడానికి యూపీఐ పేమెంట్లు చెల్లించేలా ఐటిమ్స్‌ను తీసుకొచ్చింది. ఈ మేరకు కండక్టర్లకు శిక్షణ అందించింది. దిల్‌సుఖ్‌నగర్ డిపోనకు చెందిన కొందరు కండక్టర్లు ఈ వ్యవస్థతో చాలా సమయం వృథా అవుతుందని, నగదు చెల్లింపులే కొనసాగించాలని కోరుతున్నారు.

## పట్టుబడితే నష్టమే

-మొదటిపేజీ తరువాయి

చర్చించారు. విభజన జరిగి పదేళ్లు దాటినా పలు అంశాలు ఇంకా పరిష్కారం కాలేదు. ఈరోజు జరిగిన సమావేశంలో విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల ఆస్తులు, అప్పుల పంపకాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా హోంశాఖ పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరు రాష్ట్రాలు సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని స్పష్టం చేసింది. నిధుల పంపకాల విషయంలో సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని, ఎక్కువ కావాలని పట్టుబడితే రెండు రాష్ట్రాలకు నష్టం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొంది. 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల విషయంలో న్యాయ సలహాలతో ముందుకు వెళ్లాలని హోంశాఖ సూచించింది. పలు అంశాలపై తదుపరి సమావేశంలో ఒక నిర్ణయానికి వద్దామని హోంశాఖ తెలుగు రాష్ట్రాల అధికారులకు తెలిపింది.

## వసంత పంచమి వేళ కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

వసంత పంచమిని పురస్కరించుకుని ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తారు. చివరి అమృత్ స్నానాన్ని ఆచరించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. చలిని కూడా లెక్కచేయకుండా తెల్లవారు జాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఉదయం 8 గంటలకు వరకు దాదాపు 62 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు వెల్లడించారు. మౌనీ అమావాస్య రోజు జరిగిన తొక్కిసలాటవంటి ఘటనలు పునరావృతం కాకుండా స్వయంగా ఉత్తర్?ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున మూడున్నర గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

**చివరి అమృత స్నానం!**

ప్రయాగ్‌రాజ్‌లో చివరి అమృత్ స్నానాన్ని ఆచరించేందుకు మహాకుంభమేళాకు భక్తులు భారీగా తరలివచ్చారు. త్రివేణీ సంగమం హరహర మహాదేవ్ నినాదాలు మార్మోగింది. దాదాపు 10 లక్షల మంది నాగసాధువులు, సన్యాసులు అమృత స్నానాలు చేయగా, 52 లక్ష మంది సాధారణ భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు వెల్లడించారు. త్రివేణీ సంగమం వద్ద భక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు.

**అఖాడా సాధువుల సాహి స్నాన్**

అఖాడాల్లో మొదట శ్రీ పంచాయతీ అఖాడా మహానిర్వాణికు చెందిన సాధువులు అమృత స్నానం ఆచరించారు. ఆ తర్వాత వివిధ అఖాడాలకు చెందిన సన్యాసులు అమృత స్నానం చేశారు. త్రివేణిసంగమం ప్రాంతానికి చేరుకునే ముందు సన్యాసులు గుర్రాలపై ర్యాలీగా తరలివచ్చారు. వారి మార్గంలోకి సాధారణ భక్తులు చొరబడకుండా ఉండేందుకు పోలీసులు రెండు వైపుల బారికేడ్లు ఏర్పాటు చేశారు. అమృత స్నానం ఆచరించే సమయంలో సాధువులు, సన్యాసులు హరహర మహాదేవ్ అంటూ నినదిస్తూ శివయ్య నామస్మరణతో ఘాట్లన్నీ మార్మోగాయి.

**4-6 కోట్ల మంది భక్తులు!**

వసంత పంచమిని పురస్కరించుకొని 4 నుంచి 6 కోట్ల మంది భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తారని అంచనా వేసిన ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. మౌనీ అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టం చేసింది. ఎటువంటి తప్పిదం జరగకుండా చూసేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారులను రంగంలోకి దింపింది.

**పరమ పవిత్రం-మోక్షానికి మార్గం**

మహాకుంభమేళాలో అమృత్ స్నాన్‌ను అత్యంత పవిత్రంగా భావిస్తారు. త్రివేణి సంగమంలో స్నానం చేస్తే పాపాలు పోవటమే కాకుండా మోక్షానికి మార్గం లభిస్తుందని విశ్వసిస్తారు. మొత్తం 3అమృత్ స్నానాల్లో ఇప్పటికే రెండు ముగిశాయి. వసంత పంచమి సందర్భంగా చివరి సాహి స్నాన్ జరగుతోంది. మూడు అమృత్ స్నానాలే కాకుండా మరో మూడు ప్రధాన స్నానాలు జరగనున్నాయి. అందులో ఒకటి జనవరి 13 పుష్య పూర్ణిమ స్నానం పూర్తి కాగా, ఈనెల 12న మాఘ పూర్ణిమ, 26న మహాశివరాత్రి పుణ్యస్నానాలు జరగాల్సి ఉంది.

## ఈనెల 15లోపు పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

-మొదటిపేజీ తరువాయి

పిలుపునిచ్చారు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఫిబ్రవరి 15లోపు పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. నేతలు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిత్యం ప్రజల్లో ఉండాలని.. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సర్పంచ్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పంచాయతీ ఎన్నికల కోసం క్యాడర్‌ను సమాయత్తం చేస్తోంది హస్తం పార్టీ. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలను అప్రమత్తం చేస్తోంది. గ్రామాల్లోని పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు రానివాళ్లు ఆందోళన చెందవద్దని మంత్రి సూచించారు. సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని తెలిపిన మంత్రి.. అందరికీ న్యాయం చేయడమే కాంగ్రెస్ బాధ్యత అన్నారు. ఇదిలావుంటే, కులగణనపై నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే అందింది. ఫిబ్రవరి 4వ తేదీన ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. ఆ తర్వాత రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకుని, ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చి తొలి వారంలో ఎన్నికలను నిర్వహించాలని రేవంత్ రెట్టి ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

# కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపిన ఫార్మర్స్ అసోసియేషన్!



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఊహించని పరిణామం ఎదురైంది. ప్రతిపక్ష నేతగా ఉండి అసెంబ్లీకి హాజరుకావడం లేదంటూ, కాబట్టి ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని 'ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ' నేడు నోటీసులు పంపింది. శాసనసభలో ప్రతిపక్ష నేతగా తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యారని, అందువల్ల ఆయన శాసనసభ్యుడిగా కొనసాగే అర్హతను కూడా కోల్పోయారని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ పాల్ డిమాండ్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, లేదంటే ప్రతిపక్ష నేతగా ఆయనను తొలగించాలని ఆయన అన్నారు. కేసీఆర్‌కు సమన్లు జారీ చేసి అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో వివరణ కోరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసోసియేషన్ తరఫు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి... మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపించారు.

## ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్



**ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్షల డబ్బులు వేల గొంతులు**

**మాదిగల భారీ సంస్కృతిక ప్రదర్శన ర్యాలీ ప్రారంభం**

**L, B, స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం కొరకు**

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 3:** బజార్హత్నూర్ మండల కేంద్రంలో SC వర్గీకరణ అమలుకై లక్ష ల దప్పులు వేల గొంతు లు ఫిబ్రవరి 7 2025 న ఛలో హైదరాబాద్, గోడ పోస్టర్లు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బజార్హత్నూరిర్ ఇన్చార్జి గోట్ముక్కులే మధుకర్ మరియు మండల అధ్యక్షుడు గోధుమల అనిల్ మాదిగ సంఘ అధ్యక్షుడు భలే రావు రాములు. రాజేశ్వర, జ్ఞానోబా, కైలాస్, నరసయ్య , మచందర్, రాజారాం, మహిళలు పాల్గొన్నారు

## ఘనంగావసంత పంచమి





**నార్నూర్ ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన వసంత పంచమి వేడుకల్లో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, పాఠశాల అధ్యక్షుడు బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతీ దేవికి పూజలు చేశారు. పిల్లలకు అక్షరభ్యాసం చేశారు. కార్యక్రమంలో బీజేపీ బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జ్ఞానోబా పుష్కర్,మాజీ జడ్పీటీసీ రూపావతి పుష్కర్, సురేష్ సేట్, కోర్రల మహేందర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దుర్గే మిలింద్, ఆడే మహేందర్, మహిళలు, తల్లి దండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీ పియుసి విద్యార్థినీలకు కంప్యూటర్ సెంటర్ ప్రారంభం







**బాసర ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** ఆర్జీయూకేటీలో విద్యార్థినీలకు డిజిటల్ సాధికారతను పెంపొందించే ఒక ముఖ్యమైన చర్యలో భాగంగా బాలికల కోసం అత్యాధునిక కంప్యూటర్ సెంటర్‌ను వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్నంతో కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అసోసియేటెడ్ డీన్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కొత్త కంప్యూటర్ సెంటర్‌లో ఆధునిక కంప్యూటింగ్ సౌకర్యాలు, హై-స్పీడ్ ఇంటర్నెట్, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లు విద్యార్థినీల అకడమిక్, రీసెర్చ్ అవసరాలకు అనుగుణంగా ఉన్నాయి. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్, ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ, డిజిటల్ విభజనను తగ్గించడం, సాంకేతిక రంగాలలో బాలికల విద్యను ప్రోత్సహించే ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "బాలికల కోసం ఈ ప్రత్యేకమైన కంప్యూటర్ సెంటర్ అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం, సాంకేతికతలో వృత్తిని కొనసాగించడానికి వారిని ప్రోత్సహించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు" అని వైస్-ఛాన్సలర్ పేర్కొన్నారు. ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (%టాణ%), ప్రొఫెసర్. మురళీధరన్, లింగ భేదం లేకుండా విద్యార్థులందరికీ సమాన అవకాశాలు, వనరులను అందించడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను హైలైట్ చేశారు. "ఈ చొరవ విద్యలో వైవిధ్యం, సమానత్వం చేరికను ప్రోత్సహించడంలో మా అంకితభావానికి నిదర్శనం" అని %టాణ% పేర్కొన్నారు. అసోసియేటెడ్ డీన్‌లు, ఫ్యాకల్టీ సభ్యులు కొత్త సదుపాయం పట్ల ప్రశంసలను వ్యక్తం చేశారు, ఇది బాలికల విద్యా అనుభవం మరియు నైపుణ్యాలను మెరుగుపరుస్తుందని వారు విశ్వసిస్తున్నారు. విద్యార్థులందరి అభివృద్ధిని ప్రోత్సహించే సహాయక, సమగ్ర అభ్యాస వాతావరణాన్ని అందించడానికి కట్టుబడి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ కృషికి అభినందనలు తెలిపారు. ఈ ప్రయత్నంలో బాలికల కోసం ప్రత్యేకమైన కంప్యూటర్ సెంటర్ ఒక ముఖ్యమైన మైలురాయి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ విటల్ డాక్టర్ మహేష్ డాక్టర్ చంద్రశేఖర్ వివిధ విభాగాల అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో.. ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం

-కేంద్ర బడ్జెట్లో ఆదిలాబాద్ జిల్లాపై వివక్ష సుస్పష్టం

-కేంద్ర బడ్జెట్ ని సవరించాల్సిందే

-నిధులు రాబట్టడంలో ఆదిలాబాద్ బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలు విఫలం

-ఆదిలాబాద్ ఆదివాసి జిల్లాకు తీవ్ర అన్యాయం

-గ్రామాల్లో బిజెపి నాయకులను ప్రశ్నించండి

-ఆదిలాబాద్ అభివృద్ధి కేంద్ర ప్రభుత్వానికి పట్టదేమో?

-వికసిత్ భారత్ అంటే ఇదేనా?

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



**బోథ్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, నిరసిస్తూ బోథ్ మండల కాంగ్రెస్ శ్రేణులు సోమవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా వివక్షకు గురవుతూనే ఉన్నదని పేర్కొన్నారు. అలాగేదాదాపు 45 రోజుల ముందు నుండి బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలకు వివిధ రూపాల ద్వారా ప్రజలు తమ యొక్క విజ్ఞప్తులు ఇచ్చిన, వాటన్నిటినీ పెడచెవిన పెట్టి కేవలం కాల కాలయాపన చేస్తున్నట్టు ఈ జిల్లా ప్రజలు భావిస్తున్నారని, తెలిపారు. ఇప్పటికైనా ఆదిలాబాద్ జిల్లాకి న్యాయంగా రావలసిన సీసీఐ పునరుద్ధరణ కోసం నిధులు, ఆర్మూర్-ఆదిలాబాద్ రైల్వే లైన్ కి నిధులు, ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ కి నిధులు, హైదరాబాద్ నాగపూర్ పారిశ్రామిక కారిడారికి నిధులు అనుమతులు తీసుకురావడంలో విఫలం అయ్యారని, ఎద్దేవా చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ ఏరియాలో, పర్వత ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల నిర్వహణకి కూడా నిధులు కేటాయించకపోవడం బాధాకరమని చెప్పారు. నిజంగా ఆదిలాబాద్ జిల్లా పై చిన్న చూపు చూపడమే అవుతుందని తెలియజేశారు. అంతే కాకుండావలసల నివారణకు, వేసవికాలంలో ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి మోడీ సర్కార్ ప్రయత్నిస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం నిధులను తగ్గిస్తూ వస్తుందని దీనివల్ల గ్రామీణ పేదలు నష్టపోతారని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడానికే ఆదాయపరిమితి పన్ను 12 లక్షల వరకు పెంచారని, ప్రభుత్వ విద్యా రంగంపై, గిరిజన అభివృద్ధికి ఈ బడ్జెట్ లో ఎటువంటి ప్రత్యేక నిధులు ఇవ్వలేదని తెలిపారు ఇకనైనా ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని పార్లమెంట్ సభ్యుడితోపాటు, శాసనసభ్యులు కూడా కేంద్ర బడ్జెట్ ను సవరించాలని, ఆదిలాబాద్ జిల్లాకు నిధులు కేటాయించాలని ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోర్ల రాజు, బోథ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అరుణ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చాట్ల ఉమేష్, సీనియర్ నాయకులు మెరుగు భోజన్న, రాజశేఖర్, గడ్డల నారాయణ, షేక్ ఆబుద్, షేక్ షాకీర్, ఉమేష్ జాదవ్, గూడూరు వంశీ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## శిశుమందిరాలు.. క్రమశిక్షణకు నిలయాలు

-సంస్కృతి సాంప్రదాయాలు సనాతన ధర్మాన్ని బోధించే పాఠశాలలు

-విద్యార్థి క్రమశిక్షణకు నైతిక విలువలకు పెద్దపీట వేస్తాయి

-సదా ఆచారాన్ని బోధిస్తాయి

-విద్యావేత్త కుమ్మరి పోశెట్టి

-సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్





**బోథ్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక శిశుమందిర్ లో సోమవారం సామూహిక అక్షరాభ్యాస మహోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి , బాసర జ్ఞాన సరస్వతి కుంకుమను ,అమ్మవారి ఫోటోను అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యావేత్త కుమ్మరిపోశెట్టి సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ లు మాట్లాడుతూ వసంత పంచమి విశిష్టతను తెలియజేశారు. ముఖ్యంగా చదువుతోపాటు క్రమశిక్షణ, సంస్కారము, మన సంస్కృతి సాంప్రదాయాలను ,సనాతన ధర్మాన్ని కాపాడే ఏకైక పాఠశాలలు శిశు మందిరాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఇటీవల పదవి విరమణ పొందిన మండల విద్యాధికారి కుమ్మరి పోశెట్టి గారిని, సొంత డబ్బుతో బోథ్ ప్రయాణ ప్రాంగణం నుండి శిశు మందిర్ స్కూల్ వెళ్లే దారిలో, పాఠశాల మైదానంలో మొరం వేయించి చదును చేయించిన సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ , ఉత్తమ ఉపాధ్యాయులు ఆర్టివి ప్రసాద్ లని పాఠశాల ప్రధాన ఆచార్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ కుమ్మరి పోశెట్టి , సామాజిక కార్యకర్త పి. ఎ. సి. ఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్ ,ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆర్టివి ప్రసాద్ ,శిశు మందిర్ పూర్వ విద్యార్థి బి ఎస్ నరేందర్ ,జక్కుల వెంకటేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్ ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్





**బాసర ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా వసంత పంచమి ఉత్సవాలు జ్ఞాన సరస్వతి, మహాలక్ష్మి, మహంకాళి అమ్మవార్లకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజల నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వసంత పంచమి వేడుకల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎస్పి జానకి షర్మిళ, అదనపు ఎస్పీ అవినాశ్ కుమార్, వసంత పంచమి వేడుకల ప్రత్యేకాధికారి, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, బాసర ఎమ్మార్వో పవన్ చంద్ర ఆలయ ఇంచార్జి ఈవో సుధాకర్, ముధోల్ సీఐ మల్లేష్ బాసర ఎస్సై గణేష్ ఇతర అధికారులు వేడుకలను . పర్యవేక్షించారు

## కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ నిరసన

నిధులు రాబట్టడంలో అదిలాబాద్ బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలు విఫలం

ఆదివాసి జిల్లాకు తీవ్ర అన్యాయం

గ్రామాల్లో బిజెపి నాయకులను ప్రశ్నించండి



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 3 :** బజార్హత్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జల్కే పాండురంగ్, మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ బజార్ హత్నూర్ మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మరియు అదిలాబాద్ జిల్లా కు చట్టబద్ధంగా న్యాయంగా రావలసిన నిధులు రాకపోవడాన్ని, ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లాకు రావలసిన ఆర్మూర్ ఆదిలాబాద్ రైల్వే లైన్, ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయ హోదా, హైదరాబాద్ నాగపూర్ పారిశ్రామిక కారిడార్ కి అనుమతులు, అటవీ మరియు పర్వత ప్రాంతాలలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకానికి నిధులు విడుదల చేయక పోవడానికి నిరసిస్తూ, ఉపాధి హామీ పథకానికి గతంలో కంటే తక్కువ నిధులు కేటాయించడం, ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడులు పెంచకపోవ డాన్ని ,బడ్జెట్లో సవరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిరు ఈ కార్యక్రమ ంలో బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జల్కె పాండురంగ్ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానిందే దినేష్ కుమార్ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ సీనియర్ నాయకులు ఈర్ల శివుడు బత్తిని కిసాన్ కీర్తి రమణ విజయ్ రాథోడ్ నందు కుమార్ జాదవ్ గణేష్ మాధవ్ కళ్లెం విట్టల్ కొడారి నరేష్ సందీప్ నానాక్ బొమ్మేత నర్సయ్య రజాక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ వసంత పంచమి సరస్వతీ పూజోత్సవం అక్షరాభ్యాసం కార్యక్రమం సేవా జ్యోతి లో!



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా బీబెల్లంపల్లి నియోజకవర్గం తాం దూర్ మండల పరిధిలోని రేచిని రైల్వేస్టేషన్ రోడ్ తాండూర్ కే జి బి వి ప్రక్కన గల సేవాజ్యోతి శరణాలయం లో శ్రీ వసంత పంచమి, సరస్వతీ పూజోత్సవం, అక్షరాభ్యాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, ముందుగా పూజాకార్యక్రమాలు పూర్తి చేసి అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు, ఓనమాలు దిద్దించారు, అనంతరం శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం గజ్జెల్లి సగరలు మాట్లాడుతూ ప్రతి పాఠశాల ఒక సరస్వతీ మాత మందిరం విద్యాలయం, ఈ విద్యాలయంలో ప్రతి రోజూ సరస్వతీ మాత కు వందనం చేయించాలి, సరస్వతీ మాత యొక్క ఆశీర్వాదాలు అందరికీ ఉండాలని భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలి, వసుధైక కుటుంబం ల మనమంతా కలిసి మెలిసి ఉండాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పురోహితులు కస్తూరి మొండయ్య చారి, అన్నపూర్ణ ,శ్యాం రావ్, సాయి కుమార్, రాజేశ్వరి, లక్ష్మీ శరణాలయం మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన క్షేత్రం బాసర పుణ్యక్షేత్రం



**ఘనంగా వసంత పంచమి వేడుకలు**

**అక్షరభ్యాస పూజ ల కోసం క్యూ లైన్ల లోబారులు తీరిన భక్తులు**





**బాసర ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి పుణ్యక్షేత్రంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు వేకువ జామున రెండు గంటల కు అమ్మవారికి మంగళ వాయిద్య సేవ లతో మహాభిషేకం మహా హారతి నిర్వహించిన ఆలయ అర్చకులు వేద పండితులు వసంత పంచమి సందర్భంగా ఉదయం 3 గంటల నుండి చిన్నారులకు అమ్మవారి చెంత అక్షర స్వీకార పూజలు ప్రారంభించారు క్యూలైన్లలో చిన్నారులను తీసుకొని బారులు తీరిన భక్తులు తెలుగు రాష్ట్రాల తో పాటు పురుగు రాష్ట్రమైన మహారాష్ట్ర తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి భారీగా వచ్చిన భక్తులు వేకువజామున గోదావరి నది లో పుణ్య స్థానాలు ఆచరించి భక్తులు అక్షరాభ్యాస పూజలకు బార్లు తీరారు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు రెవెన్యూ పోలీసులు అధికారులు గట్టి బందోబస్తు నిర్వహించారు

## మరో అవార్డు గెలుచుకున్న బెల్లంపల్లి లిటిల్ స్టార్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి):** మందమర్రిలో జరిగిన రిథమ్ డాన్స్ అకాడమీ గారి,మరియు అంజనీపుత్ర సంస్థ ఎస్టేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో,స్టేట్ లెవెల్ డాన్స్ కాంపిటీషన్లో బెల్లంపల్లి పట్టణానికి చెందిన లిటిల్ స్టార్ అయాన్ తాజ్ పాల్గొని, ప్రదర్శన చేసి,బెస్ట్ డాన్సర్ గా అవార్డుని గెలుపొందారు,ఈ అవార్డుని పలువురు యూట్యూబ్ స్టార్స్, మరియు ఈటీవీ డి విన్నర్ జాను లిరి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.వారి తండ్రిగారైన బెల్లంపల్లి బిఆర్ఎస్ మైనార్టీ ప్రెసిడెంట్ అలిభాయ్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ప్రోగ్రాం డైరెక్టర్ రిథమ్ సది , డాన్స్ మాస్టర్స్ ఉడుత సాగర్,స్టాలిన్ రాజ్,నవ్రీత్ రమేష్ , హనుమాండ్ల మధు,పంబాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు...

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** 1-19 ఏళ్ళ వయసున్న పిల్లల్లో అనారోగ్యానికి, రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ నులిపురుగుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. అవసరమైన మాత్రలు అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి



10న ఏదైనా కారణం చేత మాత్రలు వేసుకోకుండా మిగిలిపోతే అలాంటి వారిని ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు గుర్తించి మాత్రలు తినిపించాల్సి ఉంటుందన్నారు. ఈ టాబ్లెట్ వేసుకోవడంలో ఏ ఒక్క విద్యార్థి దూరం కాకూడదని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం టాబ్లెట్లు అందించాలన్నారు. 1నుంచి 2 ఏళ్ల వయస్సు లోపు చిన్నారులకు ఆల్బెండజోల్ సగం మాత్ర, 2-3 సంవత్సరం పిల్లలకు ఎంజీ ఒక మాత్ర చూర్ణం చేసి అంగన్వాడీ కేంద్రాల్లో తినిపించాలన్నారు. 4 నుండి 19 ఏళ్లు వయస్సు గల వారికి పాఠశాలలు, కళాశాలలో, హాస్టల్, గురుకుల, కే.జి.బి.వి ల్లో ఒక మాత్ర 400 ఎంజీ మందును దగ్గరుండి తినిపించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో అంగన్వాడీ టీచర్లు, పాఠశాల, కళాశాల స్థాయిలో సంబంధిత ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ మాత్రలు తినిపించే విధంగా బాధ్యతలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత, అనిమియా ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సాయినాథ్ రెడ్డి, పరిమళ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ గట్టు తిమ్మప్ప జాతర ఉత్సవాలు

## వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పల్లకి ఊరేగింపు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని మాద్వార్ గ్రామంలో పచ్చని పంట పొలాల మధ్యలో నల్లని కొండపై కొలువైన భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలవబడే శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర ఉత్సవాలలో భాగంగా తొలి రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు ఇంటిలో శ్రీ వెంకటేశ్వరస్వామి, లక్ష్మీ, పద్మావతుల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పురవీధుల గుండా గ్రామస్తులచే కోలాటం మరియు అడవుల భజనలతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తూ ఆలయం వరకు చేరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు కృష్ణానది నుండి తీసుకొచ్చిన పవిత్ర జలాలతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి



వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ఈనెల 03 నుండి 06 వరకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవాలు కొనసాగుతాయని జాతర ఉత్సవాలలో తొలిరోజు స్వామివారి పల్లకి సేవతో సాయంత్రం ఆరు గంటలకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి ప్రభోత్సవం వైభవంగా కొనసాగిందన్నారు. నేడు రథసప్తమిని పురస్కరించుకొని ఉదయం 6 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకం,తులసి, పుష్పార్చన మరియు 11 గంటలకు శ్రీ లక్ష్మీ, పద్మావతి వెంకటేశ్వర స్వామి వారికి కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా సాయంత్రం ఐదు గంటలకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం వేలాదిమంది భక్తుల మధ్య కన్నుల పండుగ జరుగునని, 05 బుధవారం నాడు పాలఉట్ల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు స్వామి వారి జాతర ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, సాక్షి రిపోర్టర్ బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి శంకర్,సత్యనారాయణ,విశ్వనాథ్, లక్ష్మయ్య, సౌరప్ప,మహిళలు, యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్ని శ్రీ గుంటి రంగస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని కర్ని గ్రామ సమీపంలో వెలసిన శ్రీ గుంటి రంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం ఉదయం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామి వారి ప్రధాన ఆలయం వరకు పల్లకి సేవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం 6 గంటలకు ప్రభోత్సవం కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన రథోత్సవం మంగళవారం సాయంత్రం 6 గంటలకు, కళ్యాణోత్సవం ఉదయం 10 గంటలకు జరగనుంది. అలాగే బుధవారం సాయంత్రం 6 గంటలకు పాల ఉట్ల ఉత్సవం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు ఆలయ ఆవరణలో ఎద్దుల బండి గిర్క పోటీలను నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు వేలాదిగా తరలిరానున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న వ్యాసరాజ మఠం పీఠాధిపతి

**గద్వాల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిల క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని వ్యాసరాజ మఠం పీఠాధిపతులు,విద్యా మనోహర తీర్థ శ్రీపాదుల వారు సోమవారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అర్చకులు స్వామీజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలో స్వామీజీ పూజలు నిర్వహించారు.పీఠాధిపతులకు ఆలయ చైర్మన్ సన్మానించి తిమ్మప్ప స్వామి చిత్రపటాన్ని చరిత్ర పుస్తకం అందజేసి స్వామీజీ ఆశిస్సులు పొందారు.

# శ్రీ గట్టు తిమ్మప్ప స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు





## స్వామివారికి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు సమర్పించే సంప్రదాయంగా కొనసాగాలి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని మాద్వార్ గ్రామంలో కొలువైన భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలవబడే శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం కానుండడంతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. జాతర ఉత్సవాలలో తొలి రోజు నిర్వహించిన పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొని స్వామివారికి సమర్పించే పట్టు వస్త్రాలను తలపై పెట్టుకొని గ్రామ పురవీధుల గుండా స్వామివారి కొండపైకి చేరుకున్నారు. అనంతరం శ్రీ గట్టు తిమ్మప్ప స్వామివారికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఎంతో విశిష్టతగల భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలవపడే శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలకు ప్రతిఏటా శాసనసభ్యులు పట్టు వస్త్రాలు సమర్పించే విధంగా నేటి నుంచి ప్రారంభం కావాలని ఇది ఒక సాంప్రదాయంగా కొనసాగే విధంగా అందరూ కూడా భావించాలని ఆయన అన్నారు. మన ప్రాంతంలో ఎంతో విశిష్టత గల మహిమగల అతి పురాతనమైన దేవాలయాలు ఎన్నో ఉన్నాయని వాటన్నిటినీ కూడా మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని, నేటి నుంచి ప్రారంభమైన శ్రీ శ్రీ గట్టు తిమ్మప్ప స్వామి జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించే విధంగా ఆలయ కమిటీ సభ్యులు అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, సాక్షి రిపోర్టర్ బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి శంకర్, సత్యనారాయణ, విశ్వనాథ్,లక్ష్మయ్య, సౌరప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్, నాగరాజ్, శేఖర్, రాజేందర్ మహిళలు, యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ భీమా మక్తల్ ఆధ్వర్యంలో సోమవారం లైన్స్ క్లబ్ భవనం నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని లయన్ క్లబ్ అధ్యక్షులు డివి చారి తెలిపారు. మెగా కంటి వైద్య శిబిరంలో దాదాపు 60 మందికి కంటి పరీక్షలు చేయగా 30 శస్త్ర చికిత్స కేసులు నమోదయాయని వారిని విజన్ డిస్టిక్ చైర్పర్సన్ కడుమూరు శ్రీనివాస్ సహకారంతో పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్లు, మందులు, కళ్లద్దాలు ఇస్తామని ఈనెల కంటి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఈ ప్రాంతవాసులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో లైన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ కుమార్, పాస్ట్ రీజియన్ చైర్పర్సన్ ఎస్ రమేష్ రావు, పాస్ట్ ప్రెసిడెంట్ అంబదాస్ రావు ,లయన్ సభ్యులు కట్ట వెంకటేష్,కంటి వైద్య నిపుణులు ప్రమోద్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 28 దరఖాస్తుల స్వీకరణ



**గద్వాల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 28 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



## –జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వార ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సీనియర్ టైక్వాండో ఛాంపియన్ షిప్‌లో ప్రతిభ చాటి,బంగారు పథకం సాధించిన జిల్లా క్రీడా కారుడు



**గద్వాల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ప్రతిని ధి):** జనవరి నెలలో 27,28,29,30 తేదీలలో హైదరాబాద్లో జరిగిన 40వ,జాతీయ స్థాయి సీని యర్ టైక్వాండో ఛాంపియన్ షిప్ లో జోగు లాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ పట్టణం ఎర్ర మట్టి వీధికి చెందిన రాజ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధిం చడం జరిగింది.ఈ జాతీయ స్థాయి పోటీలలో 24 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ విభాగం లో గోల్డ్ మెడల్ సాధించిన రాజ్ కుమార్ ను తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ శ్రీ హరి తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ మూట శ్రీనివాస్ అభినందించడం జరిగింది.రాజ్ కుమార్ తండ్రి ఎర్రమట్టి వీధి బోయ పాలెం నర్సింలు (రియల్ ఎస్టేట్ వ్యాపారి),మరియు అన్న ఎర్ర మట్టి వీధి రాజు గోల్డ్ మెడల్ సాధించినందుకు ఆనందించారు.

# మారెమ్మ గుడి నిర్మాణం చేపట్టడం నా పూర్వజన్మ సుకృతం.



బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి.

మైలారం గ్రామం లో మారెమ్మ గుడి పునరనిర్మాణ పనులు ప్రారంభించిన బిళ్ల సుధీర్ రెడ్డి.

**రాయపర్తి, ఫిబ్రవరి 3 ,ప్రజా జ్యోతి. :** మండలంలోని మైలారం గ్రామం లో గ్రామస్థుల అభ్యర్థన మేరకు బిళ్ళ సంజీవ రెడ్డి జ్ఞాపకార్థం వారి తనయుడు బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మారేమ్మ గుడి నిర్మించి గ్రామానికి అంకితం చేయడం జరిగింది. ప్రస్తుతం అదే గుడి కి నూతన హంగులు సమకూర్చడానికి పూనుకోవడం తో మైలారం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి గుడి నిర్మించి ఇవ్వడం నాయొక్క పూర్వజన్మ సుకృతం గా బావిస్తున్నా అన్నారు. మండలం లో ఎక్కడ గుళ్ళు నిర్మించినా నా వంతు గా ఆర్థిక సహాయం చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుమతి యాదవ రెడ్డి, ఎంపీటీసీ వెంకన్న గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలాభిషేకం

మాదిగ చేసి జిల్లా కార్యదర్శి యాసం శ్రీను



**వెంకటాపురం,ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో మాదిగ జేఏసీ ములుగు జిల్లా కార్యదర్శి యాసం శ్రీను ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయ స్థానం (సుప్రీంకోర్టు) మానవతా తీర్పుతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన కమిషన్ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తున్న తరుణంలో ఈనెల 5,6 తేదీలలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలలో చర్చించి తుది నిర్ణయం తీసుకోబోతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను హర్షిస్తూ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొడారి అభినయ్,బొంతల సమ్మయ్య,యాసం చరణ్, గౌతమ్,చిట్యాల శేషు,గుద్దేటి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలుపై పోలీసుల దాడులు



**వెంకటాపురం,ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బెస్తగూడెం గ్రామంలో గుడుంబా స్తావరాలపై పోలీసులు కోరడా ఝుళిపించారు.సోమవారం ఉదయం కార్టన్ అండ్ సెర్చ్ లో భాగంగా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో సారా తయారీకి సిద్ధంగా ఉన్న సుమారు 2వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ..గ్రామాలలో ఎవరైనా నాటుసారా తయారుచేసినా,అమ్మినా అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.తనిఖీల్లో పట్టుబడ్డ బెస్తగూడెం గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో సివిల్,సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

# ట్రాన్స్జెండర్ సర్టిఫికెట్ అందజేసిన కలెక్టర్.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి .:** హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఐదుగురు ట్రాన్సజెండర్లకు ట్రాన్స్జెండర్ సర్టిఫికెట్ మరియు ట్రాన్స్జెండర్ గుర్తింపు కార్డ్ అందచేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి, మహిళ , శిశు, వయోవృద్ధులు మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ, మరియు ఎఫ్.ఆర్.ఓ రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

- బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే
- బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం
- ప్రజల నుండి వినతుల స్వీకరణ





**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 12, హెల్త్ %ఢ% సానిటేషన్ 09, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 08, టౌన్ ప్లానింగ్ 30, మంచినీటి సరఫరా 04, హార్టికల్చర్ 01 మొత్తం 64 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో.








**రాయపర్తి ,ఫిబ్రవరి 3 ,ప్రజా జ్యోతి. :**పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నిధుల కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగింది అని రానున్న ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలి.తెలంగాణ ప్రజలకు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ద్రోహం చేసింధీ కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాయపర్తి కాంగ్రెస్ పార్టీ,శ్రేణుల నిరసన.రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రాజీవ్ చౌరస్తా ప్రాంగణంలోకేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో,తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తులను పెడ చెవినా పెట్టి,బడ్జెట్, కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రం పై వివక్షతను చూపినందుకు, సామూహిక నిరసన తెలుపుతూ, వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించి, కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ,నిరసన వ్యక్తం చేసినారు.కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూకేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు,ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే నిధులు కేటాయించడం బిజెపి అధికార దాహాన్ని ప్రదర్శించడమేననీ,తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసింది,తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్ర కేటాయింపుల్లో, రాష్టానికి, మొండి చేయి చూపెట్టడం, మోడీ నియంతృత్వ పాలనకు నిదర్శనం అని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలను, ప్రజలు ఎవరు నమ్మే యోచనలో లేరని, ?

# బాలన్న గూడెం పంచాయతీ నిధులు పక్కదారి ?

సుమారు లక్షల ముప్పై వేల రూపాయలు ఒకరి పేరుతో డ్రా చేసిన వైనం





**మంగపేట,ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ):**మంగపేట మండలం బాలన్న గూడెం గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి నిధులు పక్కదారి పట్టించారు అని పలువురు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే బాలన్నగూడెం పంచాయతీ కార్యదర్శిగా మాలోత్ అంజన్ కుమార్,స్పెషల్ ఆఫీసర్ గా ఆలేటి సుదర్శన్ విధులు నిర్వహిస్తున్నారు. 2024-2025 ప్రస్తుత సంవత్సరం లో సుమారు లక్ష ముప్పై వేల వరకు నిధులు పక్కదారి పట్టినట్లు తెలుస్తుంది. 11 ఆగస్టు 2024 లో దాదాపు 40 వేలరూపాయలు,21 అక్టోబర్ 2024 లో 89 వేల రూపాయలను బాలన్న గూడెం కారోబార్ భార్య శ్యామల పేరు మీద వివిధ కారణాలతో డ్రా చేశారు. ట్రాక్టర్ డిజిల్, మోటార్ రిపేర్, లేబర్ చార్జెస్, దశాబ్ది ఉత్సవాలు, ఆఫీస్ మెంటనేన్స్ వి విధ కారణాలతో డ్రా చేశారు.ఒకరి పేరు మీద లక్షల రూపాయలు డ్రా చేయడం పలు అనుమానాలకు దారితిస్తుంది. కేవలం రెండు తేదీలలో మాత్రమే డ్రా చేయడం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు.కనీసం గ్రామ సభలో తీర్మానం లేకుండా కేవలం గ్రామ పంచాయతీ సిబ్బంది భార్య పేరు తో ఒకే తేదీలో డ్రా చేయడం ఎందుకు అనే అనుమానాలు కలుగుతున్నాయి. వీటిమీద అధికారులు విచారణ జరిపి ఒకవేళ నిధుల దుర్వినియోగం జరిగితే వారి నుండి రికవరీ చేసి గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలి పలువురు కోరుతున్నారు.

# బిజెపి అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన గాజుల నిరంజన్.



**పరకాల, జనవరి 03, ప్రజా జ్యోతి .:** భారతీయ జనతా పార్టీ హనుమకొండ, వరంగల్ జిల్లాలకు నూతనంగా నియమితులైన అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ ను బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ సోమవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతిభ వున్న క్రీడాకారులకు ప్రోత్సహం..



వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి .:** క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ మీట్లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సొమవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన అభినందన సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరయి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ వ్యక్తిగతంగా కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ పూర్తి స్థాయిలో క్రీడలకు సమయాన్ని కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహయ సహకారాలను అందజేయడం జరుగుతుందని, ముఖ్యంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కబరుస్తారని సిపి ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, ఏసిపిలు నాగయ్య, పార్థసారధి, సురేంద్ర, మధుసూధన్, అనంతయ్య, ఆర్. చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీధర్



# .ముల్కనూర్ ఎస్ ఆర్ కె లీడ్ పాఠశాలలో సరస్వతీ దేవీ ప్రత్యేక పూజలు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి....**ముల్కనూర్ లోని ఎస్ ఆర్ కె లీడ్ పాఠశాలలో సరస్వతీ దేవీకి పాఠశాల చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వసంత పంచమి వేడుకలను వేద పండితులు కోటేశ్వర చారి మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుండి 6 వ, తరగతి నుండి 10 వ తరగతి అప్ గ్రేడ్ చేస్తున్న సందర్భంగా, సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందం కవిత, ఉమా మహేశ్వరి, శృతి, సంధ్య, లావణ్య, అశ్విని, అస్మా, ఆదరి అశ్విని, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

## సైలెన్స్ పీరియడ్ లో సైతం నిబంధనలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రజాజ్యోతి ప్రతినిధి:**వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికలకు సంబంధించి వివిధ మాధ్యమాల ద్వారా జారీ చేసే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసీ ) మీడియా సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం సి ఎం సి ద్వారా ప్రతిరోజు వార్తాపత్రికలు, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ప్రచురితమయ్యే చెల్లింపు వార్తలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, వ్యతిరేక వార్తలు, అనుకూల వార్తలు తదితర వాటిని పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఇచ్చే రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతిని జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి చెల్లింపు వార్తలకు అవకాశం ఇవ్వకుండా చూడాలని కోరారు. అలాగే మీడియా సెంటర్ ద్వారా ప్రతిరోజు ఎన్నికలకు సంబంధించిన వార్తలను ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా కు చేరవేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసే నియమ, నిబంధనలను రాజకీయ పార్టీలతో పాటు, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. పోలింగ్ ముందు విధించే సైలెన్స్ పీరియడ్ లో సైతం నిబంధనలు అన్నింటిని పాటించాలని ఆమె కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఎంసీఎంసి సభ్యులు కోటేశ్వరరావు, ఎంసీఎంసీ సభ్యులు శేషాచార్యులు, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్ తదితరులు ఉన్నారు.





# ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

## 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ
## 11న నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ
## ఈనెల 27న పోలింగ్ మార్చి 3న ఓట్ల లెక్కింపు
## అఫిడవిట్ సమర్పణ, అన్నేక్సర్ 26, ఫోటోల విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రజా జ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 10 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, ఈనెల 8, 9 తేదీలలో ప్రభుత్వ సెలవు దినాలలో ఎలాంటి నామినేషన్లు స్వీకరించడం జరగదని, ఈనెల 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, ఈనెల 27న ఉదయం 8 గంటల



నుండి సాయంత్రం 4 వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని కలెక్టర్ వివరించారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఏవైనా సందేహాలు ఉన్నట్లయినా లేదా క్లరికల్ సమస్యలకు సంబంధించి అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం, చట్ట ప్రకారం పాటించాల్సిన నియమ నిబంధనలన్నిటిని అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, తప్పకుండా పాటించాలని కోరారు. నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నియమ నిబంధనలు అన్నింటిని తెలుసుకునేందుకు తనతో పాటు, అదనపు కలెక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆమె వెల్లడించారు. ముఖ్యంగా అభ్యర్థుల అఫిడవిట్ సమర్పణ, అన్నేక్సర్ 26, ఫోటోల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిలో పాటించాల్సిన నిబంధనాలను నిర్ధారించడం జరిగిందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అందరూ ఈ నిబంధనలను పాటించాల్సిందిగా ఆమె కోరారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గ పరిధిలో మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ముసాయిదా జాబితా ప్రకారం 24905 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించేందుకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ముందస్తు అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నల్గొండ సమీపంలోని అర్జాల బావి వద్ద ఉన్న మార్కెటింగ్ గోదాంలో ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ విషయమై ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపించనున్నట్లు ఆమె తెలిపారు.

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వసంత పంచమి సందర్భంగా సరస్వతీ దేవి పూజలు





**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):**సరస్వతి దేవి(వసంత పంచమి) సందర్భంగా సోమవారం ఆత్మకూర్ మండలం కేంద్రంలో బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో చదువుల తల్లి సరస్వతి దేవికి వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం అదేవిధంగా విద్యార్థులకు ఆశీర్వచనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు విద్య యందు మంచి ఫలితాలను సాధించాలని ఆ సరస్వతి దేవి ఆశీస్సులు అందరిపై కలగాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

## శరీరంలో జరిగే మార్పులను గమనించాలి
## క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది

### సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్ అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 4 అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ గంటా నాగమణి, డాక్టర్ జూకూరి సంజవ్ కుమార్ తో కలిసి న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేపించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధి ముదరకముందే ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుందని తెలిపారు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ల గురించి వివరించారు. పురుషుల్లో ధూమపానం,



మద్యపానం, పొగాకు, మత్తుపదార్థాలు వాడటం వ్యాయామం లేకపోవడం వంటి అలవాట్ల వలన క్యాన్సర్ మహమ్మారి సోకుతుందన్నారు. సరైన జీవనశైలితో జీవన విధానంలో మార్పులతో క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కె.వి చలం, దొడ్డ శ్రీధర్, ఉయ్యాల నరసయ్య, మురళి, మోషె, దావీద్, మంద వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ లికై పానీపూరి బండి దగ్ధం



**తుంగతుర్తి,ఫిబ్రవరి 3, (ప్రజా జ్యోతి) :** గ్యాస్ లీక్ అవ్వడంతో మంటలు చెలరేగి పానీపూరి బండి దగ్ధమైన ఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గిరిజన కుటుంబానికి చెందిన ఆంగోతు వీరన్న పానీపూరి బండి




మెయిన్ రోడ్డుపై నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో పానీపూరి చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ నుంచి ఒక్కసారే గ్యాస్ లీక్ అవడంతో స్టౌవ్ బర్నాల్ నుండి మంటలు చెలరేగాయి. దీంతో పానీ పూరి బండి అగ్నికి ఆహుతి అయింది. ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# మాదాక ద్రవ్యల అనార్థాలు రోడ్డు భద్రత పై కళజాత



**అడ్డగూడూర్ జనవరి 3(ప్రజా జ్యోతి) :** అడ్డగూడూర్ మండల కేంద్రంలో సోమవారం నాడు యాదాద్రి భువనగిరి కలెక్టర్ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యల వలన కలిగే అనర్దాలు రోడ్డు భద్రత పై కళాకారుల చే కళాజాత, ఆట పాట నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కళాకారులూ మాపల్లె శంకర్ రంగన్న బోనాల నరేందర్ మందుల కృష్ణ చరణ్ లింగస్వామి సురేష్ తేజ శంకర్ సిద్దు సంధ్య లావణ్య జ్యోతి సిస్టర్ జహంగీర్ కిట్టు పాల్గొన్నారు

# గ్రాండ్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వీరే


**కోదాడ టౌన్, ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి):** కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ విజేతల పేర్లను సోమవారం సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ మీడియాకు వెల్లడించారు.ఈ గ్రాండ్ టెస్టులో ఆరు మండలాల నుంచి 95 మంది పదవ తరగతి విద్యార్థులు గ్రాండ్ టెస్ట్ లో పాల్గొన్నట్లుగా తెలిపారు. మొదటి బహుమతి జడ్పిహెచ్ఎస్ పాలవరం మట్టపల్లి పల్లవి, రెండవ బహుమతి టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ మునగాల (నెమలిపురి కాలనీ) వల్లపు దాసు స్టాలిన్ , మూడవ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ నడిగూడెం షేక్ నజిమిన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచినట్లుగా తెలిపారు.గ్రాండ్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించిన ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రఘు మాట్లాడుతూ... త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతుల అందజేయనున్నట్లు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రఘు తెలిపారు.

# వసంత పంచమి సందర్భంగా సరస్వతీ పూజలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):**సరస్వతి మాత ఆవిర్భావ దినోత్సవం (వసంత పంచమి) సందర్భంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల,డిగ్రీ కళాశాల (మద్దిరాల) లో చదువుల తల్లి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు బ్రహ్మశ్రీ నెల్లుట్ల వెంకట్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు విద్య యందు మంచి ఫలితాలను సాధించాలని ఆ సరస్వతి మాత ఆశీస్సులు అందరిపై కలగాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వస్త్ర వ్యాపారంలో రాణించాలి



## భద్రకాళి టెక్స్ టైల్స్ ప్రారంభం

### మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** వస్త్ర వ్యాపారంలో రాణించాలి అని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై శాంసంగ్ ప్లాజా పక్కన ఏర్పాటు చేసిన భద్రకాళి టెక్స్ టైల్స్ ను ప్రారంభించి మాట్లాడారు. ప్రోప్రైటర్లు రామడుగు శ్రీనివాసరావు, రామినేని భాస్కరరావు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో సరసమైన ధరలకే బ్రాండెడ్ వస్త్రాలను అమ్ముతున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వెంపటి మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు



**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా, వివిధ సమస్యలపై అర్జీదారులు తమ దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన 80 ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు, సదరం సర్టిఫికెట్ మంజూరు వంటి అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణపై కీలక ఆదేశాలు కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన శాసన మండలి సభ్యుల ఎన్నికల నిర్వహణకు జిల్లాలో నోడల్ అధికారులను నియమించారని కలెక్టర్ తెలిపారు. అలాగే, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకానికి ఉద్యోగుల వివరాలు సమర్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల మోడల్ కోడ్ అమల్లోకి వచ్చినందున ప్రభుత్వ ప్రచార సామాగ్రి, రాజకీయ నాయకుల ఫోటోలు ఉన్న పోస్టర్లు, ఫ్లెక్సీలు తొలగించాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, త్వరలో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్యకు బిసిటియు మద్దతు



... బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు, మాడవేడి వినోద్ కుమార్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు బిసిటియు మద్దతు తెలుపుతున్నట్లు బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ హోటల్ లో బిసి ఉపాధ్యాయ సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లకై, బిసి లకు క్రిమిలేయర్ విదానం రద్దు కొరకై, బిసి లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల కై, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న విద్యావేత్త మల్క కొమరయ్య కు బిసిటియు మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి అభ్యర్థి మల్క కొమరయ్య, రెంజర్ల నరేష్, బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, బిసిటియు నాయకులు కొట్టాల రామకృష్ణ, కొట్టూరు రమేష్, శంకర్ రమణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార ముఠాపై టాస్క్ ఫోర్స్ దాడి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధూ శర్మ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ అంజయ్య,సీసీఎస్ సిబ్బంది సోమవారం మారుతి నగర్ లోని ఒక ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేశారు. ఈ దాడిలో వ్యభిచార నిర్వాహకురాలితో పాటు ముగ్గురు మహిళలను,ఒక విటుడిని అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి రూ. 3,360 నగదు,4సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల కోసం నిజామాబాద్ రూరల్ ఎస్ హెచ్ ఓకు అప్పగించారు.

## శాసన మండలి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** శాసన మండలి ఎన్నికల సజావుగా నిర్వహణకు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాట్లను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలోని గదులను పరిశీలించిన కలెక్టర్, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ తో కలిసి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రంలో ఎన్నికల సామగ్రి పంపిణీ జరిగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల ఏర్పాట్లపై కీలక సూచనలు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి ప్రకారం గదులను ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు అమర్చాలని, ఎన్నికల ప్రదేశంలో పోలీసు



బందోబస్తు కట్టుదిట్టంగా ఉంచాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ స్థాయిలో ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు



తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్, ఆర్డీఓ మన్నె ప్రభాకర్, తహసీల్దార్ జనార్ధన్, రోడ్లు-భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవిశంకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు: ప్రవర్తనా నియమావళి పాటించాలని కలెక్టర్ సూచన

**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. సోమవారం కామారెడ్డి కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలను తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు సంబంధించిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం విడుదల చేసామని తెలిపారు. నామినేషన్ దాఖలుకు ఫిబ్రవరి 10 వరకు గడువుండగా, ఫిబ్రవరి 27న ఎన్నికలు, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు 54 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు:



29 కేంద్రాలు పట్టభద్రులకు 25 కేంద్రాలు ఉపాధ్యాయులకు 13 కామన్ పోలింగ్ కేంద్రాలు ఇప్పటి వరకు 16,417 పట్టభద్రుల ఓటర్లు, 2,125 ఉపాధ్యాయ ఓటర్లు నమోదు అయ్యారని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి మార్గదర్శకాలు ప్రభుత్వ భవనాలను రాజకీయ పార్టీలు వినియోగించరాదు. ఓటర్లను ప్రభావితం చేయడానికి ఎలాంటి



ప్రయత్నాలు చేయకూడదు. ప్రచారంలో ఆమోదించబడిన నియమాలకనుగుణంగా మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాలి. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్, ఆర్డీఓ మన్నె ప్రభాకర్, ఎన్నికల విభాగం తహసీల్దార్ సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి

రాష్ట్ర డైరెక్టర్ సలీం

**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** సమాచార హక్కు చట్టం 2005 అమలై 20 సంవత్సరాలు పూర్తవుతున్నా, ప్రజల్లో మరియు అధికారుల్లో ఈ చట్టంపై సరైన అవగాహన లేకపోవడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ డైరెక్టర్ ఎం.ఏ. సలీం అన్నారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో కమిటీ ప్రాంతీయ కార్యాలయంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించారు. సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని పూర్తిగా అణగదొక్కాయని, ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం ఈ చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులకు కూడా ఈ చట్టంపై అవగాహన పెంచాలని సూచించారు. దరఖాస్తు విధానం, జరిమానాల వివరాలు సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ మహిళా అధ్యక్షురాలు, న్యాయవాది కుమారి షబానా బేగం మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరే విధానం, ఫిర్యాదుల ప్రక్రియ, అధికారులపై జరిమానా విధించే విధానం గురించి వివరించారు. విభాగం 6(1): సమాచారాన్ని కోరే విధానం.



విభాగం 19(1): మొదటి అభ్యర్థన. విభాగం 19(3): రెండవ అభ్యర్థన. విభాగం 18(1): సమాచారాన్ని అందించని అధికారిపై రోజుకు రూ. 250 చొప్పున గరిష్టంగా రూ. 25,000 వరకు జరిమానా విధించే అధికారం రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంతీయ అధ్యక్షుడు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివపూజ లింబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి. భాస్కర్, జిల్లా ప్రతినిధులు మొహమ్మద్ అన్వర్, గౌరీ, శ్రీనివాస్, చాకలి లింగం, మహిళా కార్యదర్శి ఎస్. జమున, జరీనా నౌసీన్, సఫియా, రాబియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి ఎంపీడీవో.



**రెంజల్, ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను సోమవారం రోజున ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అలాగే పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని మరియు వంటశాలలోని వంట గదులను మరియు వంట సామాగ్రిని శుభ్రంగా ఉంచుతూ వంట సామాగ్రిని ఎప్పటికప్పుడు ఉప్పు నీటితో శుభ్రపరచాలనని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జైలులో వివింగ్ యూనిట్ ను ప్రారంభించిన డీజీ డా. సౌమ్యమిశ్రా





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్ర కారాగారంలో వివింగ్ యూనిట్ ను జైళ్ళ శాఖ డీజీ సౌమ్యమిశ్రా సోమవారం ప్రారంభించారు. జిల్లా జైలును డీజీ సౌమ్యమిశ్రా, ఐజి సంపత్, జిల్లా ఇంచార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మలు సందర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ కేంద్ర కారాగారంలో ఉన్న వివింగ్ యూనిట్ ను జిల్లా జైలుకు తరలించగా దానిని డీజీ సౌమ్యమిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జైలులో ఖైదీలు తయారు చేసిన బట్టలు, టవల్స్,న్యాపికిన్, బెడ్ షీట్స్ లాంటివి ఉత్పత్తికి కావాల్సిన 13 మిషన్లు ఉన్నాయని తెలిపారు. గతంలో వరంగల్ లో ఖైదీలు విజయవంతంగా తయారు చేసి అమ్మకాలు చేశారని గుర్తు చేశారు. ఖైదీలలో మార్పు తేవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సాయికిరణ్, సూపరింటెండెంట్ ఆనంద్ రావులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం



. . . ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**తహఫ్రజ్ ఖత్ మేనబువత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు. సోమవారం నగరంలోని ఖిల్లా రోడ్డులోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సిటీ మల్టీ స్పెషాలిటీకి చెందిన పిడియాట్రిక్, గైనకాలజిస్టు, ఎండి ఫిజిషియన్ వైద్యులు పాల్గొని మహిళలు, పిల్లలకు దాదాపు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. తహఫ్రజ్ ఖత్ మేనబువత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని కులాలకు, మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సయ్యద్ అక్బర్, తదితరులున్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని, ఆర్థిక మంత్రి దిష్టిబొమ్మల దగ్ధం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా పిసిసి ఆదేశాల మేరకు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో పులాంగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణాకు నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిందనీ,తెలంగాణ ప్రజలు పన్నులు కట్టడం లేదా అని ఆయన ప్రశ్నించారు.రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి బీజేపీ ఎంపీలు ఇద్దరు మంత్రులు తెలంగాణాకు నిధులు తేవాలనీ,జిల్లాకు పసుపు బోర్డు కేటాయించారు కానీ ఒక్క



రూపాయి నిధులు తీసుకు రాలేని ఎంపీ అరవింద్ తన మొహం ఎక్కడ పెట్టుకుని నిజామాబాద్ లో తిరుగుతాడు అని కేశ వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,పిసిసి కార్యదర్శి రామకృష్ణ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్,అబుద్ బిన్ హందాన్,రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఉబేద్ బిన్ హందాన్,లవంగ ప్రమోద్,రాష్ట్ర సెల్ కన్వీనర్ ప్రమోద్,వినయ్, జగడం సుమన్,గడుగు రోహిత్,సకినాల శివకుమార్ మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష,విజయలక్ష్మి,గాజుల సుజాత,మలైకా బేగం,అపర్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుని పా కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి):** 126 – జగద్గిరిగుట్ట డివిజన్ కొండపై భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలి. అనంతరం గరుడ వాహనంపై నిర్వహించిన స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు బాబుగౌడ్, శశిధర్, జైహింద్, మెట్ల శీను, బండ మహేందర్, అంజనేయులు యాదవ్, వెంకటేష్, దాసు, సుధాకర్, జయకృష్ణ, మహేష్, విఠల్, పాపిరెడ్డి, అజం పాల్గొన్నారు.

## గాజులరామారం శ్రీమాత యోగాన్నపూర్ణేశ్వరి దేవాలయ 25వ వార్షిక మహోత్సవం



గాజులరామారం శ్రీమాత యోగాన్నపూర్ణేశ్వరి దేవాలయ 25వ వార్షిక మహోత్సవంలో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కలిసి మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు


**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, మహదేవపురంలో శ్రీమాత యోగాన్నపూర్ణేశ్వరి దేవాలయం 25వ వార్షిక మహోత్సవంలో తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వేద పండితుల మధ్య యోగాన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆశీస్సులు పొందారు... ఈ కార్యక్రమంలో గుడి ఫౌండర్ జగన్ గురూజీ మరియు దేవాలయ ట్రస్ట్ సభ్యులు,స్థానిక నాయకులు,భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఉత్సవములు జాతరసందర్భంగా ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి):** మాజీ కౌన్సిలర్ గూడ వర్మ స్వామిని దర్శించుకుని ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూమిని కొంతమంది రాజకీయ నాయకులు ప్రోద్బలంతో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో విచ్చలవిడిగా కబ్జాయినదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేశ్రీశైలం గౌడ్ నాయకత్వంలో దేవాలయ భూమిని సర్వే చేపించి దేవాలయ అభివృద్ధికి సీఎంరేవంత్ రెడ్డి ద్వారా మంత్రి కొండ సురేఖ నిధులు తీసుకొచ్చి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని హైడ్రా కమిషనర్ ద్వారా దేవాలయ భూమిని సర్వే జరిపి హద్దులు నిర్ణయించడానికి ప్రయత్నిస్తామని అన్నారు దేవాలయ నూతన కమిటీ శ్రీనివాస రవీందర్ వేణు మహేష్ కాంగ్రెస్ నాయకులు సాయి ప్రవీణ్ గౌడ్ మహిళా నాయకులు మంగ రాజ్యలక్ష్మి తదితరులు ప పాల్గొన్నారు

### వసంత పంచమి రోజున చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ , టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు.



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి) :**శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా అక్షర అభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉపయోగించుకున్న తల్లిదండ్రులకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ సొంటి రెడ్డి చైతన్య ,ప్రిన్సిపల్ గ్లోరీ వైస్ ప్రిన్సిపల్ ఆకాష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వైభవంగా ముత్యాలమ్మ వార్షికోత్సవం వసంత పంచమి వేడుకలు.

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్. 3(ప్రజా జ్యోతి ) :** బోయినపల్లి పరిధిలోని బాపూజీనగర్ లో కోరిన కోరికలు నెరవేరుస్తారు కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్న ముత్యాలమ్మ ఆలయం . ఈ ఆలయం 1వ వార్షికోత్సవం తో పాటు వసంత పంచమి వేడుకలు సోమవారం ఆలయ చైర్మన్ దుర్గయ్య అద్వర్యం లో వైభవంగా నిర్వహించారు వేడుకలకు కంటోన్మెంట్ నియోజకవర్గం mla శ్రీ గణేష్ ,బన్సీలాల్ పేట్ కార్పొరేటర్ హేమలత లక్ష్మీపతి, బోయినపల్లి మార్కెట్ యార్డ్ పాలకమండలి సభ్యులు శరత్ లు ,ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయం సుమారు 30 సంవత్సరాల క్రితం నిర్మించబడింది అయితే రోడ్ విస్తరణ , ఆలయ అభివృద్ధి లో భాగంగా గత సంవత్సరం ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి నూతన విగ్రహాన్ని ప్రతిష్టించి సంవత్సరం పూర్తి చేసుకున్నది ధికి తోడు వసంత పంచమి కావడంతో ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు తెల్లవారుజాము నుంచి అభిషేక పూజలు హోమాలు మహా హారతులు చేసి అమ్మవారిని



పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు ప్రత్యేక హారతి తరువాత భక్తులకు దర్శనానికి అనుమతించారు . ఈ క్రమంలో బోయినపల్లి , బాపూజీనగర్, మహాత్మ నగర్ , ఓల్డ్ బోయిన్పల్లి ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు , అనంతరం ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదాన మహా ప్రసాదాన్ని



భక్తులకు చేపట్టారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని పూజించి నట్లు తెలిపారు . కార్యక్రమం లో , కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ,trs నాయకులు టీంకు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కాంపల్లి శ్రీకాంత్ , నర్సింగ రావు , లక్ష్మణ్ , మల్లేష్ , కొమురయ్య ,తదితరులు పాల్గున్నారు

# బడ్జెట్ కేటాయింపులో తెలంగాణపై వివక్ష నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి):** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలమేరకుకుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తాను మాట్లాడుతు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణపై ఉన్న వివక్ష స్పష్టంగా కనిపిస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించక నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ వల్ల సామాన్యులకు లబ్ధి చేకూర పోగా రాష్ట్రం అడిగిన నిధులకే ఎలాంటి కేటాయింపులు జరగలేదని



మండిపడ్డారు రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ కేంద్రం నుంచి తెచ్చింది ఏమీ లేదని ఆరోపించారు. ఈ కార్యాక్ర మంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బు ల్లాపూర్ నియో జకవర్గ కా ంగ్రెస్ నాయకులు నర్సాెండ్డి భూపతిరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొం గునూరి



ప్రభాకర్ రెడ్డి , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, జీహెచ్ఎంసీ 8 డివిజన్ల అధ్యక్షులు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా షేక్ రఫియా బేగం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా, మరియు నియోజకవర్గ సీనియర్ నాయ కులు, సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణ పై అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 3( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో స్టేట్ లెవెల్ కోఆర్డినేటింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం నియంత్రణపై అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అధిక శాతం మందిని ప్రధానంగా యువత మాదకద్రవ్యాల బారిన పడి ఆర్థికంగా మానసికంగా ఆరోగ్యపరంగా నష్టపోయి జీవితాలను కోల్పోతున్నారని అటువంటి వారిని చైతన్య పరిచే బాధ్యత అధ్యాపకులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధ్యాపకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.ఎల్.సి.ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకి మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుందని, ఎక్కువగా యువత వాటి బారిన పడి ఎన్నో జీవితాలను కోల్పోతున్నారని, అటువంటివారిని అధ్యాపకులందరూ చైతన్య పరచడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా



యువతీ యువకులు విద్యార్థినీ విద్యార్థులు వాటి బారిన పడకుండా ఉండడానికి మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి వారిని కాపాడడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీమతి ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి నరసింహ, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ గీత నాయక్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ ఈ యాదగిరి రెడ్డి, డాక్టర్ వి. నాగరాజ్ యాదవ్, డాక్టర్ అపర్ణ చతుర్వేది,ఎస్ నాగేంద్ర తో పాటుగా ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభను జయప్రదం చేస్తాం



నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు కోస్గి మొగులయ్య

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 03** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో రాష్ట్ర దళిత సంఘాల నాయకులు వెంకట్,ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి మొగులయ్య,మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్ మండల ప్రధాన కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో మందిపాల్ గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా కోస్గి మొగులయ్యను, ఉపాధ్యక్షుడిగా భవాని కుమార్ ను,ప్రధాన కార్యదర్శిగా పుట్టపాటి నరసింహులును కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్నా మందిపాల్ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగులయ్య మాట్లాడుతూ లక్ష డప్పులు వెయ్యి గొంతుకల సభను భారీ ఎత్తున చౌడాపూర్ మండల కేంద్రం నుంచి తరలివెళ్లి విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు పండుగ నరసింహులు,మల్కాపూర్ తిరుపతయ్య,కొత్తపల్లి వెంకటయ్య, చాకల్ పల్లి మాసయ్య, శ్రీనివాస్,మొగుళ్ళపల్లి వెంకటేష్,లింగంపల్లి జగదీష్, చౌడాపూర్ ప్రభు,భరత్, వీరాపూర్ మల్కయ్య, మందిపాల్ అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు శివకుమార్,శ్రీనివాస్,రాజు,వివిధ గ్రామాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సామాజిక తనిఖీ బృందాన్ని కట్టడి చేసిన అధికారులు!



-సామాజిక తనిఖీ బృందం శ్రమ వృధా

-4కోట్లలకు పైగా ఉపాధి నిధులు ఖర్చు

-పనులలో అవకతవకలు

-సామాజిక తనిఖీలలో బట్టబయలు పట్టించుకోని అధికారులు!

-రూ55 వేల పెనాల్టీతో ముగించిన ప్రజా వేదిక

**తాండూర్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి:-** 2023- 24 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని వివిధ గ్రామాలలో చేపట్టిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక బహిరంగ సభ సోమవారం జరిగింది. ఇట్టి సామాజిక తనిఖీ ప్రజావేదిక సభకు డిఆర్డిఏ పిడి శ్రీనివాస్, ఎపిడి సరళ, విజిలెన్స్ అధికారి భార్గవి, అంబ్స్ మెన్ రాములు, ఎంపీడీవో విశ్వ ప్రసాద్ ల సమక్షంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ జరిగింది. ఇట్టి సభలో సమాజిక తనిఖీ బృందం సభ్యులుక్షేత్రస్థాయిలో సర్వే చేసిన నివేదికను గ్రామాల వారిగా అధికారుల ముందు చదివి వినిపించారు . పలు గ్రామాలలో జరిగిన పనులలో అవకతవకలు జరిగాయని వాటి పనులకు సంబంధించిన నివేదికను సామాజిక తనిఖీ బృందం అధికారుల ముందు ఉంచిన కూడా ఏమాత్రం పట్టించుకోకుండా దాట వేసిన ఘటన జరిగింది. 17జనవరి 2025 నుండి 2 ఫిబ్రవరి 2025 వరకు




సుమారు 18 రోజులపాటు సామాజిక తనిఖీలో భాగంగా ఆణువణువూ పరిశీలించి నివేదికను సమర్పించిన సామాజిక తనిఖీ బృందానికి అధికార యంత్రాంగం చుక్కలు చూపించింది. అన్ని ఆధారాలతో తనిఖీ బృందం వివరించిన కూడ ఏ మాత్రం పట్టించుకోని అధికారులు నామమత్రంగా సభను ముగించారు. 18 రోజులపాటు శ్రమించి సూక్ష్మ స్థాయిలో అనువణువు పరిశీలించి నివేదికలు సిద్ధం చేసిన సామాజిక తనిఖీ బృందం శ్రమ వృధా అయిపోయింది. పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందిపై కేవలం రూ 55 వేల రూపాయల పెనాల్టి విధించి చేతులు దులుపుకున్నారు అధికారులు . అదేవిధంగా రెండు లక్షల 79 వేల ఎనభై రూపాయల కు మాత్రమే సరైన పత్రాలు లేవని గుర్తించామని మండలంలోని 33 పంచాయతీల ద్వారా రికవరీ చేయడం లేదా పనులు జరిగి ఉంటే డాక్యుమెంట్లు సమర్పించడం అనేది చేయాలని ఆదేశాలు ఇవ్వడం ఆశ్చర్యాన్ని కల్గించింది. 20023 ఏప్రిల్ ఒకటి నుండి 31 మార్చ్ 2024 వరకు 752 పనులు జరగగా అట్టి పనులకు నాలుగు కోట్ల 27 లక్షల 59 వేల 417 రూపాయల నిధులు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా వివిధ అభివృద్ధి పనుల కోసం మరో 17 లక్షల 25 వేల 238 రూపాయల నిధులు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఎడాది మొత్తంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు నాలుగు కోట్ల 44 లక్షల 86,65 రూపాయలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.

## శ్రీ హంసవాహిణి విద్యాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

-వేద పండితుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

-చదువుల తల్లికి ప్రత్యేక పూజలు చేసిన పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి



**తాండూర్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణంలో కొనసాగుతున్న శ్రీ హంసవాహిణి విద్యాలయంలో ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి మాతకు పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులచే చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతి దేవి అలంకరణలో పలువురు చిన్నారులు కనిపించి అందరిని అలరించారు. అక్షరాభ్యాసం తదుపరి పలువురు చిన్నారులను తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాలలలో చేర్పించి తొలి అక్షర జ్ఞానాన్ని బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి మాట్లాడుతూ సకలవిద్యా స్వరూపిణి, పరాశక్తి జ్ఞాన ప్రదాయిని శ్రీ సరస్వతీ అమ్మవారి కరుణా కటాక్షాలు అందరిపై మెండుగా ఉండాలని కోరుతూ చిన్నారులకు విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు చెప్పారు.

# యువకులు పెడదారి పట్టకుండా ఉపయోగపడే క్రీడలు

**సదిశ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ నవీన్ రెడ్డి**

**యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బందారపు అజయ్ కుమార్ గౌడ్**

**చొప్పదండి, ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి):** గ్రామాల్లోని యువత పెడదారి పట్టకుండా క్రీడలు ఉపయోగపడతాయని సదిశ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ నవీన్ రెడ్డి, యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బందారపు అజయ్ కుమార్ గౌడ్ అన్నారు. చొప్పదండి మండలం రేవెల్లిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సెల్ ఫోన్ లకు మధ్యానికి బానిసలై కాలాన్ని వృధా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి క్రీడలు బాగా ఉపయోగపడతాయని,



క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు కుమార్ ,అశోక్ లను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు మండల స్థాయిలో నిర్వహించాలని కోరారు. ఇందుకు సదిశ ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా సదిశ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడోత్సవాలకు అనూహ్య స్పందన వచ్చి 18 టీంలు ఆడడం సంతోషకరమని, భవిష్యత్తులో దీన్ని కొనసాగించాలని అన్నారు. క్రీడలలో గెలుపొందిన విజేతలు ఎన్ ప్రవీణ్, ఏం విజయ్, ఎస్ వినయ్, సిహెచ్ వినయ్, కే కుమార్, కే అశోక్, కే రాఘవ, కే శివ సాయి లకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఆనందం, అశోక్ రెడ్డి, సదిశ సభ్యులు ప్రవీణ్, అంజయ్య, లక్ష్మణ్, చంద్రయ్య, అఖిల్, కుమార్, లింగయ్య, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతా విద్యాలయంలో సామూహిక అక్షరాభ్యాసం



**చొప్పదండి ,ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి లోని గీతావిద్యాలయం పాఠశాలలో వసంత పంచమి(సరస్వతి పూజ)నీ పురస్కరించుకొని 2025-26 విద్య సంవత్సరానికి సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో చాలా మంది తల్లిదండ్రులు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి మాట్లాడుతూ వసంత పంచమి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ ఆర్. లింగారావు, ఉపాధ్యాయునీ ,ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోతిరాంపూర్,అల్కాపూర్‌లో ఇంటి నెంబర్లతో నకిలీ దస్తావేజులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి..

**ఇంటి నంబర్లపై, డాక్యుమెంట్లపై సమగ్ర విచారణ చేపట్టండి...**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 03, (ప్రజాజ్యోతి):** జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ కు 9వ డివిజన్ బిజెపికాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ వినతి...కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ లోని అల్కాపురి కాలనీలో హౌస్ నంబర్లతో నకిలీ దస్తావేజులు సృష్టిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, . లోగడ ఇక్కడి ప్రాంతంలో నకిలీ దస్తావేజుల మూలంగా నష్టపోయిన ప్రజలు, కొనుగోలుదారులు ఎంతోమంది నేడు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని , ప్రజలు నష్టపోకుండా అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని సోమవారం రోజున 9వ డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ మాసం గణేష్ జిల్లా



కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా అల్కాపూర్ లో తప్పుడు ఇంటి నెంబర్ను ఆధారంగా చేసుకుని స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధి అధికారాన్ని అడ్డం పెట్టుకుని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూములు అమ్మకాలు చేపడుతున్న విషయాన్ని లోబడనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అయినా కూడా ప్రస్తుతం ఇక్కడి అల్కాపురి ప్రాంతంలో ఇంటి నెంబర్ 8 - 6- 359 /A /2/ A/A/1 రేకుల కప్పు గలదానిపై రిజిస్టర్డ్ దస్తావేజును సృష్టించి విక్రయాలు చేపట్టారని, . అసలు ఇంటి నంబర్ పై అనుమానం ,సందేహాలు ఉన్నాయని, ఆ ఇంటి పక్కనే ఉన్న ఇంటి నెంబర్ 8 -3-359 /ఎ /2 /ఎ గల సిరిస్ తో ఉందని, . ఇంటి పక్కనే ఒక సిరీస్ లేకుండా నంబర్లు ఎలా కేటాయించారో తెలియని పరిస్థితి ఉన్నందున ఈ ఇంటి నంబర్ పై , రిజిస్టర్ దస్తావేజు పై విచారణ జరపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఏదో ఇంటి నెంబర్ను సృష్టించి అల్కాపురిలో ఇలాంటి విక్రయాలు జరుపుతు తప్పుడు దస్తావేజులు సృష్టిస్తున్నారని, అందుకే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రజలు కొనుగోలుదారు నష్టపోకుండా తగిన నివారణ చర్యలు చేపట్టగలరని మాసం గణేష్ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ..




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి ):** హైదరాబాదులో విశ్వం ఎడ్యుటేక్,గామా అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అబాకస్,వేదిక్ గణిత రాష్ట్ర స్థాయి పోటీల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతులు సాధించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు అబాకస్ వేదిక్ గణిత పోటీలకు హాజరవ్వగా కే.మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి జూనియర్ విజువలైజేషన్ విభాగంలో మొదటి బహుమతి, ఏం రితన్య ఐదో తరగతి విద్యార్థిని సీనియర్ కేటగిరి విభాగంలో రెండవ బహుమతి, ఏం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి స్టార్ పర్ఫార్మర్ అవార్డు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి తో పాటు ప్రశంస పత్రం అందజేశారు. అబాకస్ వేదిక్ గణిత రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబాకస్ పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యత, ఆలోచన విధానం,గణితం పై మక్కువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# గీత విద్యాలయం ప్రాంగణంలో వసంత పంచమి మహోత్సవం





**:జగిత్యాల,ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :** మాఘశుద్ధ పంచమి పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఘనంగా వసంత పంచమి మహోత్సవం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో పట్టణ మరియు పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అక్షరాభ్యాస మహోత్సవంలో పాల్గొన్నారు ఇందులో భాగంగానే శ్రీ సరస్వతి మాతకు పాఠశాల కమిటీ సభ్యులచే మరియు ,పుర ప్రముఖులచే అభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి కార్యదర్శి ఎన్నమనేని అశోక్ రావు దంపతులు, పాఠశాల కార్యదర్శి తాళ్లపల్లి లక్ష్మణరావు దంపతులు, సభ్యులు ఎలగందుల నాగేశ్వరరావు దంపతులు, పూర్వాచార్యులు కంది రాజేశం, కొలిచాల రవీందర్, ముఖ్య వక్తగా మండలోజు రాజేంద్రప్రసాద్ ఆత్మీయులు ఆకుతోట వెంకటరమణారెడ్డి, తపస్ కార్యదర్శి బోయిన ప్రసాదరావు, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ వివిధ క్షేత్ర కార్యకర్తలు, విద్యార్థుల పోషకులు, మరియు పాఠశాల శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.వేద పండితులైన సాయి మధుకర్ మరియు తులసీదాస్ గార్ల వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ సరస్వతీ దేవి అభిషేకము , అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# లవ్ సింబల్ ఆకారంలో వంకాయ



**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 3, (ప్రజా జ్యోతి). :** జగిత్యాల పట్టణంలోని తులసి నగర్ కు చెందిన పడకండి వెంకట చారి కూరగాయలు కొనుగోలు చేయడానికి రైతు బజార్ లోని మార్కెట్కు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేసి ఇంటికి వచ్చి చూడగా అందులో ఒక వింత ఆకారంలో ఉన్న ఒక వంకాయ కనిపించింది ఆ వంకాయను చూసి ఇది ప్రేమ వంకాయ ప్రేమకు నిదర్శనం అని మా ప్రతినిధికి చెప్పడం జరిగింది.

# వసంత పంచమి సందర్భంగా ఘనంగా భద్రకాళి ఆలయ వార్షికోత్సవం వేడుక

**రామగిరి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) :** వసంత పంచమి పురస్కరించుకొని ఓసీ-1 ఫేస్-2 లోని శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో కలష పూజ, గణపతి పూజ, నవగ్రహ, అష్టదిక్పాలక ప్రత్యేక పూజలు, చండీ హెూమం, తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ నిర్వహించడం జరిగింది. ఆర్జీ-3 ఓసి-1 గనిలో రక్షణతో కూడిన ఉత్పత్తివృద్ధి, ఉద్యోగుల సంరక్షణ, వారి కుటుంబసభ్యుల బాగోగులకై ప్రతి ఏడు ఆనవాయితీగా వసంత పంచమి రోజున నిర్వహించే ఆలయ వార్షికోత్సవం వేడుకను ఆలయ అర్చకులు డా౹౹ఎ శ్రీ సముద్రాల విజయసారథి, తిరుమల వాసుదేవచార్యులు, కాసార్ల శ్రీనివాసచారి లా వేద మంత్రాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ దంపతులు, ఓసి1 ప్రాజెక్టు అధికారి జింగిటి రాజశేఖర్-సంధ్య దంపతులు, గని మేనేజర్ ఉదయ హరిజన్, రక్షణ అధికారి పేరాల శ్రీనివాసరావు-శ్రీదేవి దంపతులు, పర్యావరణ అధికారి



కిషన్, సంక్షేమ అధికారి సాయికృష్ణలతో పాటు, ఆర్జీ3 ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, కార్మిక యూనియన్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, దుగ్యాల తిరుపతిరావు గుని గంటి వెంకటస్వామి గౌడ్, కొలిపాక సారయ్య, బొడిగం మల్లారెడ్డి, జిటుకు శ్రీనివాస్, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, అధికారులు, యూనియన్ ప్రతినిధులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

# జ్యోతి హైస్కూల్ ఐ ఐ టి అకాడమీలో ఘనంగా వసంతపంచమి వేడుకలు




**జగిత్యాల , ఫిబ్రవరి3, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలో ని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడెమీ లో విద్యార్థులచే వసంత పంచమి వేడుకలను, ఉపాద్యాయుల పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసాన్ని పాఠశాల డైరెక్టర్ బియ్యల హరి చారణ్ రావు, అజితరావు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి నుండి పదో తరగతి కి వెల్లుచున్న, అలాగే ఈ సంవత్సరం మార్చి లో జరిగే బోర్డ్ ఎక్సమ్ లో మంచి మార్కులు రావాలని, అలాగే ఈ సంవత్సరం పదవ తరగతి కి వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు మరియు స్కూల్ పిల్లలకు అందరికి చక్కని చదువు అబ్బి ముందంజలో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నాము అని తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన నలువాల తిరుపతి



**జగిత్యాల టౌన్,ఫిబ్రవరి 3, (ప్రజాజ్యోతి).:** జగిత్యాల జిల్లా నుంచి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జగిత్యాల రూరల్ మం. నర్సింగపూర్ గ్రామానికి చెందిన నలువాల తిరుపతిని నియమించినట్లు రాష్ట్ర బిజెపి సంస్థాగత ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ తెలిపారు.నలువాల తిరుపతి గతంలో పార్టీలో మండల మండల అధ్యక్షులుగా వివిధ పదవులు చేపట్టి పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈనియామకం జరిగినట్లు తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన నలువాల తిరుపతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పోలింగ్ బూత్ స్థాయిలో అన్ని సామాజిక వర్గాలను కలుపుకుపోయి పార్టీలో యువకులను, నిరుద్యోగులను, జాతీయభావం కలిగిన వారిని పార్టీలోకి చేర్చుకొని పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్, ఎంపిటీసి స్థానాలను కైవసం చేసుకునే విదంగా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, మాజీ జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణ రావు,శ్రీమతి భోగ శ్రావణి లకు మరియు నాయకులందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

# గీర్వాణి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**చొప్పదండి ,ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో సోమవారం వసంత పంచమి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా ఈ వసంత పంచమి ఉత్సవం జరుపుకుంటామని, హిందూ సంప్రదాయాల్లో ఎంతో ముఖ్యమైన పండగని అన్నారు. అనంతరం గురువు చేత నూతన విద్యార్థులకు అక్షరభ్యాసం చేయించారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేసిన వారికి పాఠశాలలో ఉచిత ప్రవేశాలు కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన, అనూష, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# కృష్ణవేణిలో అక్షరాభ్యాసం



**రామగిరి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మరియు బేగంపేట లోని సాయి ప్రగతి విద్యానికేతాన్ లో చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినం పురస్కరించుకుని వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 65 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం





**టేకులపల్లి,ఫిబ్రవరి 03, ప్రజాజ్యోతి :** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ టేకులపల్లి బోడు క్రాస్ రోడు ప్రధాన చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షుడు భూక్యా దేవానాయక్ లు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు వివక్ష చూపించిన తరుణంలో కేంద్ర ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 26000 కోట్ల రూపాయలు పన్ను కేంద్రానికి చెల్లించినప్పటికీ వారు కపట ప్రేమ చూపించడంపై మండల పరిధిలో ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వ వైఖరి డౌన్ డౌన్ అంటూ నినాదాలతో నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్రానికి రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదని వారు ఆరోపించారు.బీజేపీ పార్లమెంటు సభ్యులు రాజీనామా చేసి ప్రజా తీర్పుకు రావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో పది సంవత్సరాలు బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో అన్యాయం జరిగిందన్ని వారు ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా బడ్జెట్ను తీసుకురావడంలో అలసత్వం వహించారన్ని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రెడ్యానాయక్, మంగీలాల్ నాయక్, బద్రు, సర్దార్, చందర్ సింగ్, ధర్మయ్య గౌడ్, శంకర్, పోషాలు, అఫ్రోజ్, ఈశ్వర్,మహిళ నాయకులు బండ్ల రజిని, బోడ సరిత, పూర్ణ, సామినేని సాయి పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల నిర్లక్ష్యంతగదు.



## వర్కర్స్ యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి ధ్వజం.

**జూలూరుపాడు,ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి ) :**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనిరాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తామన్న పదివేల రూపాయలు జీతాన్ని తక్షణమే చెల్లించాలి జూలూరుపాడులో జరిగిన మిడ్ డే మిల్స్ మండల మహాసభకుతెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి హాజరైమధ్యాహ్న భోజన కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారని, రాష్ట్ర కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి విమర్శించారు మండల మహాసభ గడల మంగమ్మ గారి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేలు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా 54 వేల మధ్యాహ్న భోజన కార్మికుల కు నెలకు 3000 ఇచ్చి శ్రమ దోపిడి చేస్తున్నారని ఈఎస్ఐ, పిఎఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ లు కల్పించాలని వంట కార్మికులకు యూనిఫాంలో అందించాలని అన్ని పాఠశాలలకు వంట షెడ్లు నిర్మించి గ్యాస్ మీరు మౌలిక వసతులు కల్పించాలని వంట బిల్లులు కులాల వారీగా ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ పేర్లతో వేరువేరుగా బిల్లులు చెల్లించటం మంచిది కాదని తప్పు పట్టారు పెరిగిన ధరల కు అనుగుణంగా 30 రూపాయలు చెల్లించాలి డిమాండ్ చేశారు ఈ మహాసభలో పాల్వంచ మండల కార్యదర్శి ఎండూరు ప్రభావతి , సుజాతనగర్ మండల కార్యదర్శి వహీదా ముదిగొండ లక్ష్మి కొరివి ఇందిరా సత్యవతి, మంగమ్మ సుశీల, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# కొల్లి గోపమ్మ మృతి పార్టీకి తీరని లోటు



## సిపిఐ నాయకులు నరేంద్ర కుమార్

**జిల్లాజూలూరుపాడు పిబ్రవరి 3( ప్రజా జ్యోతి )** :మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో కొల్లి గోపమ్మ గారి దశదిన కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో aiyf జిల్లా కార్యదర్శి %ంఎ% నాగుల్ మీరా సిపిఐ మండల సహాయ కార్యదర్శి గార్లపాటి వీరభద్రం ఏఐటీయూసీ మండల కార్యదర్శి గార్లపాటి శివకృష్ణ సిపిఐ నాయకులు వల్ల మల్ల సామేలు గ్రామస్తుల , తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి 30 కుటుంబాలు.

**సత్తుపల్లి ఫిబ్రవరి3 ప్రజా జ్యోతి.:** కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి 30 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వేంసూర్ మండలం చిన్న మల్లెల గ్రామానికి చెందిన 30 కుటుంబాలు పుచ్చకాయల రాజేశ్వర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేరినారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 14 నెలలో అవుతుందని, పార్టీ అభివృద్ధిని చూసి ప్రజలకు చేసే సేవలు చూసి,వారికి వారుగా స్వయంగా కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ప్రతి నిరుపేద కోరుకునేది అభివృద్ధి చెందటం, సంక్షేమలు



అందటంవారికి కావాలి. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి అర్హత కలిగిన వారికి సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలక



మల్లయ్య,వీరప్రోలు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను



రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సి.హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు





## హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

## తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం

**పాలేరు ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి :** అర్హులైన ప్రతీ జర్నలిస్టు కి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:**తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్–2025 లో 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. కరీంనగర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగిన క్రీడాపోటీల్లో 29 క్రీడాంశాలకు 20 పోలీస్ జోన్‌ల నుంచి సుమారు 2400 క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. కరీంనగర్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోని 12 వేదికల ద్వారా ఈ క్రీడా పోటీలను నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, షటిల్, బ్యాడ్మింటన్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, షటిల్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ తది తర పోటీలు పతకాలు సాధిం చారు. ఓవరల్ చాంపియన్ షిప్ మూడవ స్దానంలో భద్రా_ ది జోన్ నిలిచింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ …ఇదే క్రీడస్ఫూర్తిలో జాతీయ స్దాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించాలి అకాంక్షించారు. పోలీసు ఉద్యోగమనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ఒత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. మహిళా ఉద్యోగులు సైతం రాష్ట్ర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏసీపీ (ఏఆర్) నర్సయ్య, సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

# తొమ్మిది మంది ప్రొబేషనరీ ఎస్సైలకు పోస్టింగ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తొమ్మిది మంది ప్రొబేషనరీ సబ్– ఇన్స్‌పెక్టర్లకు (సివిల్) ఐదు నెలల శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లను కేటాయిస్తూ.. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ట్రైనీ ఎస్సైలుగా శిక్షణ పూర్తి చేసుకొని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. అప్పగించిన శాఖపరమైన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అకాంక్షించారు.

# మల్లీడి నరసయ్య మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నాయకులు, కూసు మంచి మండలం చేగొమ్మ గ్రామ వాస్తవ్యులు మల్లీడి వెంకన్న తండ్రి % మద్దులపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ మల్లీడి అరుణ గారి మామ నరసయ్య సోమవారం ఉదయం పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మల్లీడి వెంకన్నను చరవాణిలో పరామర్శించి, వారి తండ్రి మృతిపట్ల సంతాపం తెలిపారు. మల్లీడి నరసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మల్లీడి వెంకన్నకు పలువురు పరామర్శలి :: మల్లీడి నరసయ్య పార్థివ దేహాన్ని బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, ఖమ్మం రూరల్ మాజీ జడ్పీటీసీ వరప్రసాద్ ముదిగొండ మాజీ ఎంపీపీ హరిప్రసాద్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, వాకదాని కోటేశ్వరరావు తో పలువురు బిఆర్ఎస్ నాయకులు సందర్శించి ఘనంగా నివాళ్లు అర్పించి, అనంతరం మల్లీడి వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నా అమెరికా పర్యటనపై రాహుల్ వ్యాఖ్యలు నిరాధారం

**న్యూఢిల్లీ:** డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని కోరేందుకు గత డిసెంబర్‌లో తాను అమెరికా వెళ్లినట్టు రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలను కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఖండించారు. రాహుల్ మాటల్లో ఎంతమాత్రం వాస్తవం లేదన్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని తప్పుపట్టారు. ''2024 డిసెంబర్‌లో నా అమెరికా పర్యటనపై విపక్ష నేత అవాస్తవాలు మాట్లాడారు. బైడెన్ అడ్మినిస్ట్రేషన్ లోని సెక్రటరీ, ఎన్ఎస్ఏను కలిసేందుకు వెళ్లాను. ఆ తర్వాత మన కాన్సుల్ జనరల్ సమావేశానికి అధ్యక్షత వహించాను. ఏ దశలోనూ ప్రధానమంత్రికి ఆహ్వానం విషయంపై చర్చ జరగలేదు. మన ప్రధాని సహజంగా అలాంటి ఈవెంట్లకు వెళ్లరనే విషయం అందరికీ తెలిసిందే. ప్రత్యేక ప్రతినిధులనే భారత్ పంపుతుంటుంది. రాహుల్ రాజకీయ ఉద్దేశాలతో ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉండొచ్చు. కానీ ఇలాంటి వ్యాఖ్యలు విదేశాల్లో మన దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తాయి'' అని జైశంకర్ అన్నారు.

**రాహుల్ ఏమన్నారు?**

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి నరేంద్ర మోదీని ఆహ్వానించాల్సిందిగా కోరేందుకు విదేశాంగ మంత్రి పలుమార్లు అమెరికా వెళ్లారని అన్నారు. మనకంటూ ఒక ఉత్పత్తి వ్యవస్థ, సొంత టెక్నాలజీ ఉంటే అమెరికా అధ్యక్షుడే ఇక్కడకు వచ్చి ప్రధానిని ఆహ్వానిస్తారని వ్యాఖ్యానించారు. దేశంలో ఉత్పత్తి, సాంకేతికరంగాలపై భారత్ పూర్తి స్థాయి దృష్టి పెట్టాలని చెబుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**తప్పుపట్టిన కిరణ్ రిజిజు**

రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తప్పుపట్టారు. దేశ ప్రధాని గురించి ప్రతిపక్ష నేత ఇలాంటి నిరాధార ఆరోపణలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. రెండుదేశాల మధ్య సంబంధాలకు చెందిన అంశంపై సరైన నిర్ధారణ లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. దీనికి వెంటనే రాహుల్ సమాధానిమిస్తూ ''మీ ప్రశాంతతకు భంగం కలిగించినందుకు క్షమాపణ చెబుతున్నాను'' అన్నారు.

# ఆ ప్రభుత్వం వాహనదారులకు షాక్.. ఇలా చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు!



ట్రాఫిక్ నిబంధనలపై బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. అయితే కొందరు ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అలాంటి వారిపై బెంగళూర్ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. ట్రాఫిక్ జామ్ కారణంగా ఫుట్‌పాత్‌పై వెళ్లే వారిపై కొత్త అస్త్రాన్ని ప్రయోగించాలని నిర్ణయించారు. అలాగే ఫుట్‌పాత్‌లపై వాహనాలు నడిపే వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేయాలని పోలీసులు నిర్ణయించారు. పాదచారుల భద్రత కోసం ట్రాఫిక్ పోలీసులు ఈ నిబంధనను అమలు చేశారు. గతంలో ఫుట్‌పాత్‌లపై వాహనాలు నడిపితే ట్రాఫిక్ పోలీసులు జరిమానా విధించేవారు. జరిమానా విధించినప్పటికీ, వాహనదారులు మాత్రమే మళ్లీ ఫుట్‌పాత్‌లపైనే నడుపుతున్నారు. దీంతో బెంగళూరు ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు సమావేశమై డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. మొదటిసారి నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తారు. పదే పదే పట్టుబడితే లైసెన్స్ సస్పెండ్ చేయనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. అందుకే ఇక నుంచి ఫుట్‌పాత్‌పై డ్రైవింగ్ చేసే ముందు ఆలోచించాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు. అయితే ఫుట్‌పాత్‌పై ఎక్కువగా బైక్‌లను నడుపుతున్నట్లు గుర్తించారు ట్రాఫిక్ పోలీసులు.

# త్వరలో 100 అమృత్ భారత్ రైళ్లు



సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ నుండి మరిన్ని వందే భారత్ రైళ్లను నడుపుతామని తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యమవుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర రైల్వే, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ముఖ్య స్టేషన్ల పరిధిలో కవచ్ టెక్నాలజీని వేగంగా ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో అన్ని చోట్ల పూర్తిచేస్తామని తెలిపారు. అలాగే.. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సోమవారం అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. త్వరలో దేశవ్యాప్తంగా 100 అమృత్ భారత్ రైళ్లు కూడా వస్తాయని అశ్విని వైష్ణవ్ తెలిపారు. 200 వందే భారత్ రైళ్లు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో ఆటోమేటిక్ రైలు రక్షణ టెక్నాలజీ కవాచ్‌ను అమలు చేస్తామని తెలిపారు. 2026 నాటికి కవాచ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని.. రైల్వే భద్రత కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. ఇండియన్ రైల్వే కోసం 2.52 లక్షల కోట్లను కేంద్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు తెలిపారు.

తెలంగాణలో 1,026 కిలోమీటర్ల మేరకు కవచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2026 నాటికి దేశమంతటా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయని ఆయన తెలియజేశారు. పేదల కోసం తాము నమో భారత్ రైళ్లను నడుపుతున్నామని, త్వరలో దేశమంతటా దాదాపు వంద నమో భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు. రైల్వేబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.9,417 కోట్లు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఏపీలో రూ.84,559 కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు.. అలాగే.. ఏపీలో 73 రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. 1560 కి.మీ.కొత్త రైల్వేలైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీకి యూపీఏ హయాం కంటే.. ఎక్కువ నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఏపీకి 11 రెట్ల కేటాయింపులు పెరిగాయని వివరించారు. ఇక రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5337 కోట్లు నిధులు మంజూరు చేశామని అశ్విని వైష్ణవ్ తెలిపారు. కాజీపేటలో రైల్వేప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటి వరకు తెలంగాణకు రూ.41,677 కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా 1326కి.మీ కవచ్ టెక్నాలజీ పనిచేస్తోందని తెలిపారు.

# ఒక్క ఇన్నింగ్స్‌తో 8 క్రేజీ రికార్డులు.. అభిషేక్ అన్నింటా అసాధ్యుడే

రికార్డులు ఉన్నవి బ్రేక్ చేయడానికేనని కొందరు ఆటగాళ్లు నిరూపిస్తుంటారు. అద్భుతమైన ఆటతో పాత రికార్డులకు పాతర వేసి సరికొత్త చరిత్రకు నాంది పలుకుతారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అదే పని చేశాడు. ఇంగ్లండ్‌తో ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఆఖరి టీ20లో 54 బంతుల్లో 135 పరుగుల విధ్వంసక బ్యాటింగ్‌తో హోరెత్తించాడీ కుర్రాడు. ఇంగ్లండ్ బౌలర్లను ఊచకోత కోశాడు. 7 బౌండరీలు, 13 సిక్సులతో మెరుపులా వాళ్ల మీద విరుచుకుపడ్డాడు. ఒకే ఒక్క ఇన్నింగ్స్‌తో 8 అన్‌బ్రేకబుల్ రికార్డ్స్‌ను అతడు బద్దలుకొట్టాడు. అవేంటో ఇప్పుడు చూద్దాం.. టీ20 క్రికెట్‌లో టీమిండియా తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన బ్యాటర్‌గా అభిషేక్ చరిత్ర సృష్టించాడు. నిన్నటి మ్యాచ్‌లో 135 పరుగులు చేశాడీ ఓపెనర్. పొట్టి ఫార్మాట్‌లో భారత్ తరఫున ఓ బ్యాటర్ ఇన్ని పరుగులు ఎప్పుడూ చేయలేదు. ఈ లిస్ట్‌లో మరో యంగ్ క్రికెటర్ శుబ్‌మన్ గిల్ (63 బంతుల్లో 126 నాటౌట్) రెండో స్థానంలో ఉన్నాడు. 2023, ఫిబ్రవరి 1వ తేదీన న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో గిల్ ఈ స్కోరు బాదాడు. ఈ లిస్ట్‌లో రుతురాజ్ గైక్వాడ్ (123 నాటౌట్), విరాట్ కోహ్లీ (122 నాటౌట్), రోహిత్ శర్మ (121 నాటౌట్) వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు. టీ20 క్రికెట్‌లో భారత్ తరఫున అత్యంత వేగంగా సెంచరీ బాదిన రెండో బ్యాటర్‌గా అభిషేక్ (37 బంతుల్లో) నిలిచాడు. ఈ లిస్ట్‌లో రోహిత్ శర్మ (35 బంతుల్లో) టాప్‌లో ఉన్నాడు.




**గురువు తర్వాత శిష్యుడే!**

పొట్టి ఫార్మాట్‌లో అత్యంత తక్కువ బంతుల్లో హాఫ్ సెంచరీ బాదిన టీమిండియా ఆటగాళ్ల జాబితాలోనూ అభిషేక్ స్థానం దక్కించుకున్నాడు. ఈ లిస్ట్‌లో అతడి గురువు యువరాజ్ సింగ్ (12 బంతుల్లో) అగ్రస్థానంలో ఉన్నాడు. శిష్యుడు అభిషేక్ నిన్నటి మ్యాచ్‌లో 17 బంతుల్లో అర్ధ శతకం మార్క్‌ను చేరుకొని ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీస్ లిస్ట్‌లో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

**ఫాస్టెస్ట్ హండ్రెడ్స్**

టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 100 పరుగుల మార్క్‌ను చేరుకున్న ఆటగాళ్ల జాబితాలో ఓవరాల్‌గా మూడో స్థానంలో నిలిచాడు అభిషేక్. డేవిడ్ మిల్లర్ (35 బంతుల్లో), రోహిత్ శర్మ (35 బంతుల్లో) వరుసగా ఒకటి, రెండు స్థానాల్లో ఉన్నారు. అభిషేక్ (37 బంతుల్లో) థర్డ్ ప్లేస్‌లో నిలిచాడు.

**సిక్సర్ కింగ్**

టీ20 క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సులు బాదిన భారత బ్యాటర్‌గానూ అభిషేక్ చరిత్ర సృష్టించాడు. ఇంగ్లండ్‌తో ఆఖరి టీ20లో అతడు 13 సిక్సులు కొట్టాడు. అతడి తర్వాతి స్థానంలో రోహిత్ ఉన్నాడు. నిన్నటి మ్యాచ్‌లో 10.1 ఓవర్‌లో సెంచరీ మార్క్‌ను చేరుకున్నాడు అభిషేక్. దీంతో అతి తక్కువ ఓవర్లలో శతకం మార్క్‌ను అందుకున్న ఆటగాడిగానూ నిలిచాడు.

**పార్ట్‌నర్‌షిప్‌లోనూ రికార్డే!**

ఇంగ్లండ్‌తో టీ20లో తిలక్ వర్మతో కలసి రెండో వికెట్‌కు ఏకంగా 115 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేశాడు అభిషేక్. 16.04 రన్‌రేట్‌తో ఈ జోడీ పరుగులు చేసింది. పొట్టి క్రికెట్‌లో భారత్ తరఫున హయ్యెస్ట్ రన్‌రేట్‌తో పరుగులు చేసిన జోడీగా తిలక్‌తో కలసి అభిషేక్ మరో రికార్డు క్రియేట్ చేశాడు.

కోహ్లీ సరసన అభిషేక్!

నిన్నటి మ్యాచ్‌లో అభిషేక్ స్కోరు 135. అదే ఇంగ్లండ్ టీమ్ స్కోరు 97. ప్రత్యర్థి జట్టులోని మొత్తం 11 మంది బ్యాటింగ్ చేసినా అభిషేక్ స్కోరుకు దరిదాపుల్లోకి రాలేదు. టీ20 క్రికెట్‌లో ఓ ఇన్నింగ్స్‌లో ఒక భారత బ్యాటర్ చేసిన స్కోరు కంటే అవతలి జట్టు తక్కువ స్కోరు చేయడం ఇది నాలుగోసారి. గతంలో విరాట్ కోహ్లీ, శుబ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ విషయంలో ఇలాగే జరిగింది.

## ఇకపై 4 రోజుల టెస్ట్‌లే.. వన్డే, టీ20 రూల్స్‌తో మరింత మజా..



ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సీజన్ తర్వాత, కీలక మార్పులు జరగనున్నాయి. నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లు, కొత్త ఫార్మాట్‌లు చర్చనీయాంశంగా ఉన్నాయి. ఐదు రోజుల టెస్టులు యాషెస్ వంటి ప్రధాన సిరీస్‌లకు మాత్రమే పరిమితం కావొచ్చు అని తెలుస్తోంది. ఈ మార్పులు టెస్ట్ క్రికెట్‌ను మరింత ఉత్కంఠభరితంగా మార్చే అవకాశం ఉందని అంటున్నారు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 ??చివరి దశలో ఉంది. జూన్ 11న ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా జట్ల మధ్య టైటిల్ పోరు జరగనుంది. అయితే, దీనికి ముందు, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ కొత్త సీజన్ కోసం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయడం ప్రారంభించింది. వన్డే, టీ20 లాంటి ఉత్కంఠ ఇప్పుడు టెస్టు క్రికెట్‌లోనూ కనిపిస్తోంది. ఒక నివేదిక ప్రకారం, టెస్ట్ క్రికెట్‌లో కీలక మార్పును చూడొచ్చు. దీని కారణంగా తదుపరి సీజన్ ఉత్కంఠ గరిష్టంగా ఉంటుంది. పూర్తి 5 రోజుల పాటు టెస్ట్ మ్యాచ్ జరగదని తెలుస్తోంది. ఈసీబీ అధ్యక్షుడు జైషాతో భేటీ: ది టెలిగ్రాఫ్ నివేదిక ప్రకారం, జులైలో కొనసాగుతున్న సైకిల్ ముగిసిన తర్వాత, భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు ముందు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో కీలక మార్పులు చేయబోతున్నారు. నివేదిక ప్రకారం, ఇంగ్లాండ్ వేల్స్ క్రికెట్ బోర్డు చైర్మన్ రిచర్డ్ థాంప్సన్ ఈ చొరవను తీసుకున్నారని తెలుస్తోంది. ఛాంపియన్‌షిప్ భవిష్యత్తుపై చర్చించేందుకు థాంప్సన్ ఇటీవల ఐసీసీ అధ్యక్షుడు జై షాను కలిశారు. తదుపరి సీజన్ జూన్ 20న హెడ్డింగ్లీలో జరిగే ఇంగ్లండ్-భారత్ టెస్ట్‌తో ప్రారంభమవుతుంది. దానికంటే ముందే పలు కీలక నిర్ణయాలు ఖరారు చేయవచ్చు అని తెలుస్తోంది. థాంప్సన్ ఏం చెప్పాడంటే? థాంప్సన్ మాట్లాడుతూ, 'ప్రస్తుత రూల్స్ సరిగ్గా పనిచేయడం లేదని పూర్తిగా అర్థమైంది. మేం మెరుగైన పోటీని కనుగొనాలని చూస్తున్నాం. కానీ, ఈ దశలో ఎటువంటి సిఫార్సులు వెలువడలేదు. దీనిపై ఐదు నెలల సమయం ఉంది.

స్పోర్ట్స్

## రాత్రంతా విరాట్ ఇంటిముందు ఇద్దరు యువకులు! కోహ్లీ వాళ్ళని ఏం చేశాడంటే?



ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు విరాట్ కోహ్లీ అంటే ఒక ప్రత్యేకమైన అభిమానం ఉంటుంది. కేవలం గ్రౌండ్‌లో కాదు, వ్యక్తిగత జీవితంలో కూడా తన మంచితనంతో అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్నాడు. కోహ్లీ తాజాగా మరోసారి తన నిస్వార్థ ప్రేమను చాటుకున్నాడు. రాత్రంతా చలిలో తన కోసం ఎదురు చూసిన అభిమానులకు అతడు ఇచ్చిన గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా విరాట్ కోహ్లీ తన సొంత ఊరు దిల్లీలోని అరుణ్ జెట్లీ స్టేడియంలో దేశవాళీ క్రికెట్ రంజీ మ్యాచ్‌లో పాల్గొన్నాడు. అతడి ఆట అంచనాలకు తగ్గట్టుగా లేకపోయినా, కోహ్లీని చూడటానికి అభిమానులు భారీ సంఖ్యలో స్టేడియానికి తరలివచ్చారు. అంచనా ప్రకారం, దాదాపు 16 వేల మంది ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు. మ్యాచ్ అనంతరం స్టేడియంలో ఉన్న ఫ్యాన్స్‌కు ఆటోగ్రాఫ్‌లు ఇస్తూ, కొంతమందితో ఫోటోలు కూడా తీసుకున్నాడు. ఆ తర్వాత కోహ్లీ తన నివాసానికి వెళ్లిపోయాడు. అయితే ఇద్దరు యువకులు మాత్రం విరాట్ కోహ్లీని దగ్గరగా కలవాలని ఆశించి, అతడి నివాసం దగ్గర రాత్రంతా చలిలోనే వేచి ఉండిపోయారు. వీరి గురించి సమాచారం తెలుసుకున్న కోహ్లీ తానే స్వయంగా ఇంటి తలుపులు తెరిచి వారిని తన ఇంటికి ఆహ్వానించాడు. కేవలం కలవడం మాత్రమే కాకుండా, వారితో ముచ్చటిస్తూ, ఆటోగ్రాఫ్ ఇచ్చి, మరింత ప్రత్యేకమైన జ్ఞాపకాలను అందించాడు.

**ఫ్యాన్స్‌కు మర్చిపోలేని అనుభూతి**

విరాట్ ఫ్యాన్స్‌ను తన ఇంటికి పిలిచి మాట్లాడటం, ఆటోగ్రాఫ్ ఇవ్వడం చూసి నెటిజన్లు అతడి గొప్ప మనసుపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ అపూర్వమైన క్షణాలకు సంబంధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కోహ్లీ ఇచ్చిన ఆశ్చర్యకరమైన గిఫ్ట్‌తో ఆ అభిమానులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. విరాట్ కోహ్లీ కేవలం గ్రేట్ ప్లేయర్ మాత్రమే కాదు, గొప్ప హృదయమున్న వ్యక్తి అని మరోసారి నిరూపించుకున్నాడు! ఈ ఘటన మరోసారి అతడి వ్యక్తిత్వాన్ని బయటపెట్టింది. సాధారణంగా అంతటి క్రికెట్ లెజెండ్ అయిన వ్యక్తి తన ఫ్యాన్స్ కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించడం చాలా అరుదైన విషయం. కానీ కోహ్లీ మాత్రం తన అభిమానం చూపించే ప్రతి ఒక్కరికీ విలువ ఇస్తాడు. అతడి ఈ జెస్టర్ సోషల్ మీడియాలో అందరినీ విపరీతంగా ఆకట్టుకుంటోంది. అభిమానులను గౌరవించే అతడి స్వభావమే విరాట్‌ను అభిమానుల మనసుల్లో చిరస్థాయిగా నిలిపేస్తుంది!

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967